PRGI RNI : TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు

vaarthasadhya@gmail.com epaper.vaarthasadhya.com



విలేకరులు కావలెను!

మా వార్త సంధ్య పత్రిక మరియు CM NEWS TV టీవీ కోసం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
హైదరాబాద్ & అమరావతి
మరియు జిల్లాల వ్యాప్తంగా కావలెను.

CM NEWS For The People


విద్య, వైద్య, ఆరోగ్య, సామాజిక, రాజకీయ మరియు ప్రజా సమస్యలపై పరిశోధనాత్మక వార్తల సేకరణ కొరకు జిల్లా స్థాయి విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7396122101 vaarthasadhya@gmail.com
9951751662 epaper.vaarthasadhya.com

Published From : Rangareddy VOLUME : 01 Issue : 259 Wednesday, 9-09-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet



## కొత్త మ్యాప్‌లో భారత్‌కు ఐరాస బిగ్ షాక్..!


- కొత్త ప్రపంచ మ్యాప్‌లో భారత్‌కు షాక్
- అరుణాచల్, అక్సాయ్‌చిన్ ప్రత్యేక ప్రాంతాలుగా చిత్రీకరణ
- పీఓకే, కాశ్మీర్ సరిహద్దులపై వివాదాస్పద సూచనలు
- దేశ సరిహద్దుల రూపురేఖల్లో మార్పులపై కలకలం
- అరుణాచల్‌కు నాగాలాండ్ సరిహద్దు తొలగింపు
- అక్సాయ్‌చిన్‌ను స్వతంత్ర విభాగంగా చూపింపు
- కాశ్మీర్‌పై నియంత్రణ రేఖను చుక్కల గీతతో సూచన
- క్షేత్రస్థాయి వాస్తవాలను వక్రీకరిస్తే తీవ్ర నిరసన: భారత్
- జమ్మూకాశ్మీర్, లడఖ్, అక్సాయ్‌చిన్, అరుణాచల్ భారత్‌లో అంతర్భాగమే

న్యూఢిల్లీ

దాదాపు 500 ఏళ్ల తర్వాత ప్రపంచ మ్యాప్ ను సవరించేందుకు వీలుగా ఐక్యరాజ్యసమితిలో ఓ తీర్మానం ఆమోదించారు. దీనికి భారత్ కూడా మద్దతిచ్చింది. అయితే ప్రస్తుతం భారత్ మ్యాప్ లో ఉన్న ప్రాంతాలన్నీ యథాతథంగా ఉండాలని ఆ తర్వాత కోరింది. అయితే తాజాగా ఐరాస విడుదల చేసిన మ్యాప్ లో మాత్రం భారత్ కు గట్టి షాక్ తగిలింది. దీనికి కారణం భారత్ భూభాగమైన అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ వంటి పలు ప్రాంతాలు ఇప్పుడు ఈ మ్యాప్ లో కనిపించడం లేదు.

## ప్రధాని భద్రతలో కలకలం

- మోదీ ముంబయి పర్యటనకు ముందు అనూహ్య ఘటనలు
- వేదిక వద్ద అనుమానాస్పదంగా తిరిగిన ఇద్దరి అరెస్ట్
- ఒకరి వద్ద నకిలీ పీఎంవో ఐడీ కార్డు
- మరో వ్యక్తి వద్ద తుపాకీ స్వాధీనం
- పోటోకాల్ డ్రిల్ వేళ అప్రమత్తమైన భద్రతా సిబ్బంది
- నిందితుడిని రోహన్ పరేఖ్‌గా గుర్తించిన పోలీసులు
- బీకేసీ మాల్ ఘటనలో మరో ముగ్గురి అరెస్ట్
- మాల్ ఘటనకు మోదీ కార్యక్రమంతో సంబంధం లేదన్న పోలీసులు



02

## 4 నెలల్లో 23 మందికి ఉరిశిక్ష!

ం యూపీలో ఓ ఫాస్ట్‌ట్రాక్ జడ్జి రికార్డు



02



## మంత్రుల శాఖలన్నీ మార్చాలని సూచించా

- క్యాబినెట్ విస్తరణపై అధిష్ఠానానిదే తుది నిర్ణయం
- నన్ను మంత్రివర్గంలోకి తీసుకోవాలా? వద్దా? అధిష్ఠానమే నిర్ణయిస్తుంది
- పీసీసీ అధ్యక్షుడిగా నా బాధ్యతలు కొనసాగుతున్నాయి
- శాఖల మార్పుపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం
- పార్టీని సమర్థంగా నడపడమే నా లక్ష్యం
- బీసీ నాయకుడే సీఎం అవుతారు
- కాంగ్రెస్‌లోనే బీసీ సీఎం సాధ్యం: మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్,

: ప్రస్తుత రాష్ట్ర క్యాబినెట్‌లోని మంత్రుల శాఖలన్నింటినీ మార్చాలని తాను కాంగ్రెస్ అధిష్ఠానానికి సూచించానని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై కీలక వ్యాఖ్యలు చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా తానూ చేయాల్సింది, సూచించాల్సింది అంతవరకేనని పేర్కొన్నారు. మిగిలిన నిర్ణయాలన్నీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని స్పష్టం చేశారు.క్యాబినెట్ విస్తరణ లేదా శాఖల కేటాయింపు అనేది పూర్తిగా అధిష్ఠానం పరిధిలోని అంశమని చెప్పారు. తనను మంత్రివర్గంలోకి తీసుకోవాలా? వద్దా? అనే విషయాన్ని పూర్తిగా అధిష్ఠానానికే వదిలేశామని అన్నారు. ప్రస్తుతం తనకు పార్టీని నడిపించే అత్యంత బాధ్యతాయుతమైన పీసీసీ

-మిగతా 2 లో

# టెన్షన్..టెన్షన్

ఎర్రవెల్లి టూ బోయిన్‌పల్లివరకు రాజకీయ కాక

- కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను ముట్టడించిన కాంగ్రెస్ నేతలు
- అడ్డుకున్న పోలీసులు..? మాజీ సీఎం వ్యవసాయ క్షేత్రం చుట్టూ పహారా
- కేసీఆర్‌కు రక్షణగా కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు
- రెండు పార్టీల పరస్పర నిరసనలతో ఉద్రిక్తత
- బీఆర్ఎస్ ముఖ్యనేతలను అరెస్టు చేసిన పోలీసులు
- పోలీసుల అదుపులో కేటీఆర్, హరీశ్‌రావు, తదితరులు..సాయంత్రానికి విడుదల
- కేసీఆర్ హత్యకు కుట్రలు : కేటీఆర్
- పాలక, ప్రతిపక్షాలకు వేర్వేరు నిబంధనలా? -హరీశ్‌రావు

**తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అసెంబ్లీ వేదికగా మొదలైన అధికార, ప్రతిపక్షాల వార్ చివరకు రోడ్డెక్కింది. స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారన్న నిరసనతో కాంగ్రెస్ ఎస్సీ సెల్ శ్రేణులు ఎర్రవెల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను ముట్టడించడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఇరువర్గాల పోటాపోటీ నిరసనలు, దిష్టిబొమ్మల దహనాలతో ఎర్రవెల్లి పరిసరాలు రణక్షేత్రాన్ని తలపించాయి. మరోవైపు, కేసీఆర్‌ను కలిసేందుకు అసెంబ్లీ నుంచి ఎర్రవెల్లికి బయలుదేరిన కేటీఆర్, హరీశ్‌రావుతోపాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకుని అరెస్టు చేయడం రాజకీయంగా కలకలం రేపింది. హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే తమ గొంతు నొక్కుతున్నారని బీఆర్ఎస్ నేతలు మండిపడగా, శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ముందస్తు చర్యలు చేపట్టామని పోలీసులు స్పష్టం చేశారు.**

మర్కుక్/కంటోన్మెంట్/జవహర్‌నగర్

అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బ్లాక్ టీషర్ట్స్‌తో మొదలెట్టిన నిరసన.. అటు ఇటు తిరిగి చివరకు మంగళ వారం కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ముట్టడించే వరకు వెళ్లింది. ఇరుపార్టీల కార్యకర్తల ఆందోళనలతో ఎర్రవెల్లి రణక్షేత్రంగా మారింది. దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మర్కుక్ మండలం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రాన్ని ముట్టడించారు. కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు,

-మిగతా 2 లో






## కష్టాల్లో సౌత్ జోన్

- విజృంభించిన షమీ, ముఖేష్
- పోరాడుతున్న తిలక్ వర్మ
- పడిక్కల్ హాఫ్ సెంచరీ
- మూడో రోజూ ఈస్ట్ జోన్ దే జోరు
- సౌత్ జోన్ తో దులీప్ ట్రోఫీ ఫైనల్

## మీ తల్లిని కాదు..నా తల్లిని అన్నారు

ఆవేశం మీకు కాదు.. నాకుండాలి

హరీశ్‌రావుపై స్పీకర్ ఆగ్రహం



- మహిళా ఎమ్మెల్యేలపై దాడికి సమాధానం చెప్పాలన్న బీఆర్ఎస్
- ఘటనపై పూర్తి నివేదిక కోరామన్న శ్రీధర్ బాబు
- నివేదిక వచ్చిన తర్వాత చర్యలుంటాయన్న స్పీకర్
- స్పీకర్ పై వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలన్న కాంగ్రెస్
- స్పీకర్ అంటే తమకు చాలా గౌరవం ఉందన్న హరీశ్ రావు
- తాతా మధు స్పీకర్ ను ఉద్దేశించి అలా మాట్లాడలేదు
- స్పీకర్ అలా భావిస్తే విచారం వ్యక్తం చేస్తున్నామన్న హరీశ్
- పోలీసులపై కేటీఆర్ దాడి చేశారన్న మంత్రి సీతక్క
- ఈ వివాదాలను ఇంతటితో ఆపాలన్న ఏలేటి
- శాసన సభలోవాడీ వేడి చర్చ

హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం ఉదయం జరిగిన ఘటనలపై మంగళవారం కూడా సభలో వాగ్యుద్ధం జరిగింది. ఆవేశం మీకు కాదు.. నాకు ఉండాలి అంటూ..ఒక దశలో స్పీకర్ ప్రసాద్‌కుమార్.. హరీశ్‌రావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో రోజు సభ ప్రారంభమైన వెంటనే నల్లబ్యాడ్జీలతో బీఆర్ఎస్ సభ్యులు హాజరయ్యారు. సీనియర్ మహిళా సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని అవమానించిన పోలీసులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సభ్యులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే.. తిరిగి వారిపైనే అక్రమ కేసులు పెట్టారని ఆవేశంగా మాట్లాడారు. రాష్ట్రంలోని యావత్ మహిళలపై జరిగిన దాడిగా దీన్ని పరిగణిస్తున్నామన్నారు. "

-మిగతా 2 లో



## కలియుగ దుశ్శాసనుడు రేవంత్

- గౌరవ సభను కౌరవ సభగా మార్చారు
- మహిళా ఎమ్మెల్యేలను అవమానించారు:హరీశ్
- దాడికి గురైన వారిపై ఉల్టా కేసులు
- కేసీఆర్ ఇంటిపై దాడికి యత్నం శోచనీయం.. మహానేత చావు కోరుకోవడం బాధాకరం
- కాంగ్రెసొచ్చాకే అన్నివర్గాల కష్టాలు
- గొంతునొక్కినా గళమెత్తుతాం
- సర్కార్ వైఫల్యాలు బయటపెడ్తం
- అసెంబ్లీలో బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 8 /మేడ్చల్

రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి కలియుగ దుశ్శాసనుడని, గౌరవ సభను కౌరవ సభగా మార్చిన ఘనత ఆయనకే దక్కిందని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీ ఆవరణలో, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ మహిళా సభ్యులు సబితా ఇంద్రారెడ్డి గొంతుపిసికి, సునీతాలక్ష్మారెడ్డి చీరలాగి మహిళా లోకాన్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దాడికి గురైన మహిళా ఎమ్మెల్యేలపైనే రివర్స్‌లో కేసులు పెట్టారని మండిపడ్డారు. స్పీకర్ అంటే గౌరవం ఉన్నదని చెప్పినా తమ సభ్యుడిని అరెస్ట్ చేయడం దారుణమని మండిపడ్డారు

-మిగతా 2 లో



02

## పొగ తాగకపోయినా బలవుతున్నారు!

- పరోక్ష ధూమపానంతో పెరుగుతున్న ముప్పు
- 33 ఏళ్లలో 50 శాతం పెరిగిన మరణాలు
- 2023లో 44.4 కోట్ల మందిపై ప్రభావం
- పిల్లల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు
- 3.25 లక్షలకు చేరిన మరణాలు
- గుండె, శ్వాసకోశ వ్యాధుల ముప్పు అధికం
- 204 దేశాల్లో అధ్యయనం చేసిన పరిశోధకులు



02

## బ్రిక్స్‌లో భారత్ కొత్త ఎజెండా

- వాణిజ్యం నుంచి ఏఐ వరకు ఫోకస్
- 12, 13 తేదీల్లో ఢిల్లీలో 18వ బ్రిక్స్ సదస్సు
- 11 సభ్య దేశాలతో విస్తరించిన బ్రిక్స్‌కు భారత్ నాయకత్వం
- ఇంధన భద్రత, వాతావరణ మార్పులు,. అభివృద్ధి ఫైనాన్స్‌పైనా చర్చలు

## కొత్త మ్యాప్‌లో భారత్‌కు ఐరాస బిగ్ షాక్..!

మొదటి తరువాయి

ఐరాసలో ఆఫ్రికన్ యూనియన్ ప్రతిపాదించిన కరెక్ట్ ది మ్యాప్ తీర్మానానికి భారత్ మద్దతు తెలిపినప్పటికీ, ఈ కొత్త మ్యాప్ లో దేశ సరిహద్దులను వివాదాస్పదంగా చూపించడం కలకలం రేపుతోంది. ముఖ్యంగా భారత్ అంతర్భాగంగా భావించే అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్ ప్రాంతాలను భారత్, చైనా సరిహద్దుల మధ్య ఉన్న ప్రత్యేక స్వతంత్ర సరిహద్దు ప్రాంతాలుగా చూపించడం వివాదానికి దారితీసింది. ఈ కొత్త పటంలో ఈ రెండు ప్రాంతాల అంతర్గత రూపురేఖలను మార్చేశారు. అరుణాచల్ ప్రదేశ్ కు నాగాలాండ్ తో ఉన్న సరిహద్దును తొలగించి, దాన్ని కేవలం అస్సాం, చైనా సరిహద్దులతో ముడిపడి ఉన్న స్వతంత్ర ప్రాంతంగా చూపించారు. అలాగే అక్సాయ్ చిన్ ను కూడా పశ్చిమాన భారత్ తో, తూర్పున చైనాతో సరిహద్దులు కలిగిన స్వతంత్ర విభాగంగా ప్రతిపాదించారు. అయితే ఈ సరిహద్దు మార్పులకు గల కారణాలను ఐక్యరాజ్యసమితి ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. అలాగే జమ్మూ కాశ్మీర్ అంశాన్ని కూడా ఐరాస ప్రస్తావించింది. భారత్, పాకిస్తాన్ మధ్య ఉన్న నియంత్రణ రేఖను చుక్కల గీతతో సూచించింది. కాశ్మీర్ తుది స్థితిపై ఇరు దేశాల మధ్య ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదని మ్యాప్ దిగువన ఒక గమనిక ద్వారా పేర్కొంది. దీనిపై భారత్ స్పందిస్తూ.. క్షేత్రస్థాయి వాస్తవాలను ఏ రూపంలో తప్పుగా చూపించే ప్రయత్నాలనైనా తీవ్రంగా నిరసిస్తామని స్పష్టం చేసింది. దీనిపై స్పందించిన భారత్.. జమ్మూ కాశ్మీర్, లడఖ్, అక్సాయ్ చిన్ తో పాటు అరుణాచల్ ప్రదేశ్ భారత్ లో అంతర్భాగమని పునరుద్ఘాటించింది.

# మంత్రుల శాఖలన్నీ మార్చాలని సూచించా

మొదటి తరువాయి

అధ్యక్ష పదవి ఉన్నదని, ఆ బాధ్యతను సమర్థంగా నిర్వహించేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని, అది కాంగ్రెస్‌లోనే సాధ్యమని వ్యాఖ్యానించారు.

## ప్రధాని భద్రతలో కలకలం

ముంబై



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముంబయి పర్యటన నేపథ్యంలో కీలక పరిణామం జరిగింది. మోడీ పాల్గొనే కార్యక్రమం వేదిక వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నకిలీ పీఎంఓ ఐడీ కార్డు, ఒక తుపాకిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో ప్రధాని రాకకు ముందే ముంబయిలో హై అలర్ట్ ప్రకటించారు. సోమవారం రాత్రి భద్రతా దళాలు ప్రోటోకాల్ డ్రిల్ నిర్వహిస్తుండగా ఈ ఘటన జరిగింది.

మంగళవారం సాయంత్రం ముంబయిలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోడీ పాల్గొనాల్సి ఉంది. అయితే, వేదిక వద్ద ప్రధాన మంత్రి కార్యాలయానికి చెందిన అధికారిగా చెప్పుకుంటూ తిరుగుతున్న వ్యక్తులు బీకేసీలోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లోకి ప్రవేశించారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది వారిద్దరి అనుమానాస్పద ప్రవర్తనను గమనించి అడ్డుకున్నారు. వారివద్ద ఉన్న ఐడీ కార్డులను తనిఖీ చేసి నకిలీవని గుర్తించారు. అనంతరం వారిద్దరిని ముంబయి పోలీసులకు అప్పగించారు. అనుమానితుడిని రోహన్ పరేఖ్‌గా పోలీసులు గుర్తించారు.

‘షాపింగ్? మాల్’ ఘటనకు మోడీ ఈవెంట్’కు సంబంధం లేదు’

ఇదిలా ఉండగా, ముంబయిలో బీకేసీలో ఉన్న ఒక షాపింగ్ మాల్‌లోకి తుపాకీతో ప్రవేశించడానికి ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. అయితే, ఈ ఘటన సోమవారమే బీకేసీలోని ‘జియో వరల్డ్ ప్లాజా’లో జరిగిందని, దీనికి ప్రధాని కార్యక్రమంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

ఓ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం షాపింగ్ ప్లాజాలో ఉన్న ఓ షాపింగ్ మాల్‌లోకి గుర్తుతెలియని ముగ్గురు అనుమానితులు ప్రవేశించడానికి యత్నించారు. భద్రతా సిబ్బంది వారిని అడ్డుకోగా, వారు అనుమానాస్పదంగా ఉన్న ప్రభుత్వ గుర్తింపు కార్డును చూపించి, గార్డులతో వాదించి, బలవంతంగా లోపలికి వెళ్లారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మాల్ సెక్యూరిటీని తుపాకీ చూపించి బీకేసీలోని జియో వరల్డ్ ప్లాజాలోకి బలవంతంగా ప్రవేశించారు. అనంతరం విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిందితులను అరెస్టు చేశారు. అయితే, నిందితుల వద్ద లభించిన ఆయుధానికి లైసెన్స్ ఉన్నట్లు తేలిందని, ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకోవడానికి దర్యాప్తును ముమ్మరం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

# 4 నెలల్లో 23 మందికి ఉరిశిక్ష!

### యూపీలో ఓ ఫాస్ట్‌ట్రాక్ జడ్జి రికార్డు

ముజఫర్‌నగర్(యూపీ), సెప్టెంబర్ 8



నాలుగు నెలల్లో 23వ ఉరిశిక్షను ఒక వరకట్న మరణ కేసులో విధించిన అదనపు జిల్లా సెషన్స్ జడ్జి రవికుమార్ దివాకర్ పిరికి న్యాయమూర్తి అని పిలిపించుకోవడం కంటే చావే మేలని అన్నారు. వరకట్నం కోసం తన భార్యను తగలబెట్టిన నదీమ్‌కు మరణశిక్ష విధిస్తూ మాఫియాలు, గ్యాంగ్‌స్టర్లు లేదా నేరస్థుల ఒత్తిడికి లొంగిపోయి తాను తన న్యాయ విధులను నిర్వర్తించబోనని జడ్జి చెప్పారు. ఫాస్ట్-ట్రాక్ కోర్టు జడ్జి మాట్లాడుతూ దేవుడికి తప్ప మరెవరికీ భయపడకూడదని తన తల్లిదండ్రులు తనకు నేర్పించారని, బలవంతులు, మాఫియాలు, గ్యాంగ్‌స్టర్లు లేదా నేరస్థులకు భయపడి వ్యవహరించడం న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. పిరికివాడైన న్యాయమూర్తిగా ముద్రపడటం కంటే మరణించడమే మేలని, తన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయగలిగినంత కాలం తన విధులను కొనసాగిస్తానని దివాకర్ పేర్కొన్నారు.

# కలియుగ దుశ్శాసనుడు రేవంత్

మొదటి తరువాయి

దళితులపై కాంగ్రెస్‌కు నిజంగా ప్రేముంటే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఏమైంది..? అంబేద్కర్ విగ్రహానికి తాళాలెందుకు వేశారు? అని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని పోలీసులు పరిశీలిస్తారని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పడం ఆక్షేపణీయమని మండిపడ్డారు. సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డిపై దాడి ఘటనలో ఎలాంటి విచారణ జరుపకపోవడం బాధాకరమని విమర్శించారు. స్పీకర్ అంటే ఎంతో గౌరవమున్నదని, వ్యక్తిగతంగా ఉన్న అభిమానం స్పీకర్ మనసుకూ తెలుసునని పేర్కొన్నారు. తాతామధు స్పీకర్‌ను ఏం అనలేదని, ఒకవేళ నొచ్చుకొని ఉంటే పార్టీ తరఫున కూడా విచారం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.ూవస్త్రఅంశ్రీఖ్అజవ దీత్షుఅష్ప్ర

కేసీఆర్ ఇంటిపై దాడి వికృత చర్య

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటిపై కాంగ్రెస్ శ్రేణుల దాడి వికృత చర్య అని హరీశ్‌రావు మండిపడ్డారు. జవహర్‌నగర్ పీఎస్ వద్ద బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, మాణిక్‌రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలు బట్టబయలవుతాయనే సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారని దుయ్యబట్టారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్ మీడియాతో చిట్‌చాట్ చేసి మహిళా ఎమ్మెల్యేలపై దాడి జరుగలేదనడం ఏంది? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బీజేపీ సభ్యులు ప్లకార్డులు తీసుకువెళ్తే అడ్డుకోలేదని, తాము టీ షర్ట్‌లు వేసుకుంటే అడ్డుకున్నారని మండిపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్ మైత్రీ బంధానికి ఇదే నిదర్శనమని స్పష్టంచేశారు. రాష్ట్రానికి హోంమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి మహిళా ఎమ్మెల్యేలపై దాడికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, కేంద్రం, గవర్నర్ జోక్యం చేసుకొ ని రాష్ట్రపతి పాలన పెట్టాలని కోరారు. రాష్ట్ర పరిస్థితులపై రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు

# కష్టాల్లో సౌత్ జోన్

- విజృంభించిన షమీ, ముఖేష్
- పోరాడుతున్న తిలక్ వర్మ
- పడిక్కల్ హాఫ్ సెంచరీ
- మూడో రోజూ ఈస్ట్ జోన్ దే జోరు
-- సౌత్ జోన్ తో దులీప్ ట్రోఫీ ఫైనల్



చెన్నై:

ఈస్ట్ జోన్ తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ-2026 ఫైనల్లో సౌత్ జోన్ కష్టాల్లో పడింది. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఈస్ట్ జోన్ మొదటి ఇన్నింగ్స్ లో 708 పరుగుల భారీ స్కోరు సాధించింది. సారథి ఇషాన్ కిషన్ (270) విధ్వంసకర డబుల్ సెంచరీతో సత్తా చాటాడు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన సౌత్ జోన్.. మంగళవారం మూడో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. ప్రస్తుతం సౌత్.. ఈస్ట్ టీమ్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 466 పరుగులు వెనుకబడి ఉంది. కెప్టెన్ తిలక్ వర్మ (56 బ్యాటింగ్; 133 బంతుల్లో 5 ఫోర్లు) పోరాడుతున్నాడు. అంతకుముందు దేవదత్ పడిక్కల్ (62; 104 బంతుల్లో 4 ఫోర్లు) కీలకమైన అర్ధ శతకం చేసి అవుటయ్యాడు. పడిక్కల్, తిలక్ మినహా మిగతా బ్యాటర్లందరూ విఫలమయ్యారు. ఈస్ట్ బౌలర్లలో స్టార్ పేసర్లు మహమ్మద్ షమీ (2/17), ముఖేష్ కుమార్ (2/36) వికెట్లతో విజృంభించి బౌలింగ్ చేశారు.

ఆదుకున్న దేవదత్..

మంగళవారం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌత్ జోన్ కు ఆదిలోనే భారీ షాక్ తగిలింది. ఓపెనర్ రికీ భుయ్ (1) ను ప్రత్యర్థి బౌలర్ ముఖేష్ కుమార్ తక్కువ స్కోరుకే పెవిలియన్ కి పంపించాడు. దీంతో ఈస్ట్ జోన్ కేవలం 10 స్కోరుకే తొలి వికెట్ కోల్పోయింది. ఈ దశలో వన్ డౌన్ లో వచ్చిన దేవదత్ పడిక్కల్ సూపర్ బ్యాటింగ్ తో సౌత్ ఇన్నింగ్స్ ను ఆదుకున్నాడు. మరో ఓపెనర్ నారాయణ్ జగదీశన్ తో కలిసి స్కోరు బోర్డును ముందుకు సాగించాడు. పడిక్కల్ కాస్త ఆచితూచి ఆడినా.. జగదీశన్ మాత్రం వరుస బౌండరీలతో చెలరేగాడు. ఈ క్రమంలోనే వీరు రెండో వికెట్ కు 60 పరుగుల భాగస్వామ్యం ఏర్పరుచుకున్నారు. అయితే, ఈ దశలో పుంజుకున్న ఈస్ట్ బౌలర్ శిఖర్ మోహన్ అదిరే బంతితో జగదీశన్ (32) ను ఇంటిబాట పట్టించాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన షేక్ రషీద్ తో కలిసి పడిక్కల్ మరో కీలక భాగస్వామ్యం నెలకొల్పే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలోనే బాధ్యతగా ఆడుతున్న దేవదత్ 65 బంతుల్లో 4 ఫోర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే ఆ కొద్దిసేపటికే ముఖేష్ కుమార్ బౌలింగ్ లో భారీ షాట్ కు ప్రయత్నించిన పడిక్కల్ 62 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద దాస్ కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అదే సమయంలో మరో సెట్ బ్యాటర్ రషీద్ (27) ను షమీ అదిరే బంతితో ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేసి సౌత్ జోన్ కు ఇంకో భారీ షాకిచ్చాడు. ఈ కఠిన సమయంలో మైదానంలోకి అడుగుపెట్టిన సారథి తిలక్ వర్మ చిరస్మరణీయ బ్యాటింగ్ తో ఆదుకునే ప్రయత్నం చేశాడు. రవిచంద్రన్ స్మరణ్ (55 బంతుల్లో 23) తో కలిసి 5వ వికెట్ కు 45 పరుగులు జోడించాడు. అనంతరం కుదురుగా ఆడుతున్న రవిచంద్రన్ ను కూడా షమీ పెవిలియన్ కి పంపాడు. 174 స్కోరుకే కీలకమైన 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిపోయిన సౌత్ ను తిలక్ వర్మ కెప్టెన్ ఇన్నింగ్స్ తో ఆదుకున్నాడు. ఒకవైపు వరుసగా వికెట్లు పడుతున్నా అతడు మాత్రం ప్రత్యర్థి బౌలర్లకు చెమటలు పట్టిస్తూ కీలకమైన పరుగులతో సత్తా చాటాడు. శ్రేయస్ గోపాల్ (26) తో కలిసి ఆరో వికెట్ కు 66 పరుగుల కీలకమైన భాగస్వామ్యాన్ని ఏర్పరిచాడు. అనంతరం ఖురేషి బౌలింగ్ లో గోపాల్ వెనుదిరిగినా.. తిలక్ మాత్రం బాధ్యతగా ఆడుతూ 123 బంతుల్లో 5 ఫోర్ల సహాయంతో అర్ధ శతకం సాధించాడు. దీంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి సౌత్ జోన్ 80 ఓవర్లలో 242/6 స్కోరు నమోదు చేసింది. తిలక్ వర్మ (56), సీవీ మిలింద్ (2) అజేయంగా క్రీజులో ఉన్నారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో షమీ, ముఖేష్ చెరో 2 వికెట్లు పడగొట్టగా.. మోహన్, ఖురేషి తలో వికెట్ దక్కించుకున్నారు

# టెన్షన్..టెన్షన్

మొదటి తరువాయి

కార్యకర్తలు భారీ సంఖ్యలో ఎర్రవెల్లికి తరలివచ్చారు. మర్కుక్ మండలం వరదరాజ్‌పూర్ గ్రామం వైపు నుంచి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున ఫామ్‌హౌస్ వైపు కదిలారు. పార్టీ జెండాలు పట్టుకుని, డప్పుల మోతల మధ్య కార్యకర్తలు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ‘కేసీఆర్ డౌన్ డౌన్’ అంటూ ఎర్రవల్లి పరిసరాలు రాజకీయ నినాదాలతో మార్మోగాయి. కాగా వరదరాజపూర్ చౌరస్తాలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ శ్రేణులు పోటాపోటీగా రేవంత్‌రెడ్డి, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.

భారీగా పోలీసుల మోహరింపు

కాంగ్రెస్ కార్యకర్తలు ఫామ్‌హౌస్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి కాంగ్రెస్ శ్రేణులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. నిరసనకారులు ముందుకు వెళ్లకుండా పోలీసులు పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు.

గజ్వేల్‌లో సైతం ఉద్రిక్తత

కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు, పార్టీ శ్రేణులు గజ్వేల్ నుంచి డప్పులతో ఫామ్ హౌస్ వైపు పెద్దఎత్తున బయల్దేరారు. దాంతో పోలీసులు వారిని ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. అలాగే కేసీఆర్‌కు రక్షణగా వెళ్తున్న గజ్వేల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకులను సైతం పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గజ్వేల్, ప్రజ్ఞాపూర్, శ్రీగిరిపల్లి, గణేష్‌పల్లి, అల్లిరాజ్ పేట్, సింగరాయపల్లి చౌరస్తా, గౌరారం, పాములపర్తిలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు ఇరు పార్టీల శ్రేణులను చెదరగొట్టారు.

కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేల అడ్డగింత

ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం అసెంబ్లీ నుంచి ఎర్రవెల్లికి బయల్దేరడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్తున్న వారిని హకీంపేట, బొల్లారం వద్ద పోలీసులు అరెస్టు చేశారు. కేటీఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, పద్మారావుగౌడ్, కాలేరు వెంకటేశ్, గూడెం మహిపాల్‌రెడ్డి తదితరులను బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, మాణిక్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి తదితరులను జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు విషయం తెలియడంతో బీఆర్‌ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీసు స్టేషన్లకు తరలివచ్చారు. హకీంపేట వద్ద బీఆర్‌ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి పర్యవేక్షణలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి నివాసం వద్ద భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా అరెస్టు చేసినట్టు పోలీసు అధికారులు తెలిపారు.

ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలి : కేటీఆర్

ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తే ప్రభుత్వం సమాధానం చెప్పకుండా బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులపై దాడులు, అరెస్టులకు పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించిన తీరును ఖండించారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, మహిళలకు రూ.2,500, ఆడపిల్లలకు స్కూటీలు వంటి హామీలు ఏమయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. హామీల అమలుపై అసెంబ్లీలో ప్రశ్నించాలని కేసీఆర్ తమకు సూచించారని తెలిపారు. సోమవారం అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని, మంగళవారం కేసీఆర్‌ను కలిసేందుకు ఎర్రవెల్లి వెళ్తుంటే అడ్డుకున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారన్నారు.

## పొగ తాగకపోయినా బలవుతున్నారు!





న్యూఢిల్లీ: భారత్‌లో పరోక్ష ధూమపాన మరణాలు 1990తో పోలిస్తే 2003 నాటికి 50శాతం మేరకు పెరిగాయి. 2023లో భారత్‌లో 44.4 కోట్ల మంది పరోక్ష ధూమపానానికి గురైనట్లు ప్రపంచవ్యాప్త విశ్లేషణ వెల్లడించింది. ఆరోగ్యపరంగా పిల్లలకు ఇది గణనీయమైన ముప్పును కలిగిస్తున్నది. 1990లో పరోక్ష ధూమపానానికి గురైన వారి సంఖ్య 37.5 కోట్లుగా ఉండగా, 2023 నాటికి అది 44.4 కోట్లకు పెరిగిందని లాన్సెట్ పబ్లిక్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన విశ్లేషణ తెలియజేసింది.గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్’(జీబీడీ) 2023 సెకెండ్ హ్యాండ్ స్మోక్ కొలాబరేషన్’గా ఏర్పడిన అంతర్జాతీయ పరిశోధకుల బృందం 204 దేశాల్లో పరోక్ష ధూమపానానికి గురయ్యే స్థాయి, దాని వల్ల కలిగే వ్యాధుల భారాన్ని అంచనా వేసింది. భారత్‌లో 1990లో పరోక్ష ధూమపానం కారణంగా నమోదైన మరణాలు 2,17,700 కాగా, 2023లో అవి 3,25,600కు పెరిగాయి. పరోక్ష ధూమపానానికి గురికావడం వల్ల గుండె, శ్వాసకోశ సంబంధిత సమస్యలు సహా పలు వ్యాధుల ముప్పు పెరుగుతుందని ఢిల్లీకి చెందిన ప్రముఖ వైద్యురాలు నీతూజైన్ ‘పీటీఐ’కి తెలిపారు.

# బ్రిక్స్‌లో భారత్ కొత్త ఎజెండా

న్యూఢిల్లీ



వాణిజ్యం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)వరకు బ్రిక్స్ వేదికగా భారత్ తన ఎజెండాను ప్రపంచం ముందు పెట్టేందుకు సిద్ధమవుతోంది. బ్రిక్స్ కూటమికి 2026లో అధ్యక్షత వహిస్తున్న భారత్ ఈనెల 12, 13 తేదీల్లో ఢిల్లీలో 18వ శిఖరాగ్ర సదస్సును నిర్వహించనుంది. ఈ సదస్సులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, టెక్నాలజీ, ఇంధనం, వాతావరణం, అంతర్జాతీయ పాలనలో మార్పులపై కీలక చర్చలు జరపనుంది. అదే సమయంలో బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ అనే థీమ్‌ను భారత్ ఎంచుకుంది. సంక్షోభాలను తట్టుకునే ఆర్థిక వ్యవస్థలు, కొత్త సాంకేతికత, దేశాల మధ్య సహకారం, సుస్థిర అభివృద్ధి, ఆ నాలుగు అంశాల చుట్టూ బ్రిక్స్ సదస్సును ముందుకు తీసుకెళ్లాలని భారత్ భావిస్తోంది. దీనికి హ్యూమానిటీ ఫస్ట్ అనే దృక్పథాన్ని జోడించింది.బ్రిక్స్‌లో భారత్ ప్రధానంగా ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని చూస్తోంది. సభ్య దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంచడం, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలను తగ్గించడం, అంతర్జాతీయ చెల్లింపులను సులభతరం చేయడం ఇందులో కీలకం. జాతీయ కరెన్సీల వినియోగాన్ని పెంచడం, సరిహద్దు చెల్లింపుల వ్యవస్థలను మరింత అనుసంధానం చేయడం వంటి అంశాలపై కూడా చర్చలు జరగనున్నాయి. ప్రపంచ వాణిజ్యంలో ఎదురవుతున్న భౌగోళిక, రాజకీయ సవాళ్ల నేపథ్యంలో సరఫరా గొలుసులను మరింత పటిష్టం చేయడం భారత్ ఎజెండాలో ముఖ్యమైన అంశం. అంతేకాక చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కూడా బ్రిక్స్ సహకారం అందించాలనేది లక్ష్యం. ఇందుకోసం ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ విధానం, ఎంఎస్‌ఎంఈల కోసం ప్రత్యేక సహకార పోర్టల్ వంటి ప్రతిపాదనలను ముందుకు తెచ్చింది

## మీ తల్లిని కాదు..నా తల్లిని అన్నారు

మొదటి తరువాయి

కలియుగ దుశ్శాసనుడిలా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గౌరవ సభ.. కౌరవ సభగా మారింది. ఆనాడు కౌరవులకు పట్టిన గతే రేపు.. కాంగ్రెస్ పార్టీకి పడుతుంది” అని తీవ్రంగా విమర్శించారు.

స్పీకర్ ప్రసాద్ కుమార్ జోక్యం చేసుకుని.. హరీశ్‌రావు వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. “మహిళా సభ్యులంటే సభతో పాటు నాకు కూడా గౌరవం ఉంది. మీరు చెబితే నేను వినట్లేదా.. ఎందుకంత ఆవేశం. మీకు కాదు ఆవేశం.. నాకు ఉండాలి. నీ తల్లిని అనలేదు.. నా తల్లిని అన్నారు” అని భావోద్వేగానికి గురయ్యారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత, కోవా లక్ష్మి పట్ల తనకు కూడా గౌరవం ఉందన్నారు. నాకున్న ఎనిమిది మంది అక్కా చెల్లెళ్లతో పాటు వారు కూడా తన సోదరీమణులేనని పేర్కొన్నారు. మహిళా సభ్యులపై దురుసు ప్రవర్తనకు సంబంధించి నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని స్పీకర్ స్పష్టంచేశారు. శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... మహిళా సభ్యులపై జరిగిన ఘటనపై రిపోర్ట్ ఇవ్వాలని స్పీకర్ పోలీసులను ఆదేశించారని వివరించారు. మహిళల పట్ల గౌరవం మాకూ ఉందన్నారు. తప్పు జరిగితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే బీఆర్‌ఎస్ సభ్యులు ఎందుకు ఖండించలేదని నిలదీశారు. స్పీకర్‌ను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సభను ఎలా నడపాలనే అంశంపై బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ఇలా చేయొద్దు.. అలా చేయొద్దు అని చెప్పడానికి వాళ్లెవరు..?అని ప్రశ్నించారు. అనుకుంటే.. భావిస్తే ఏంటి.. వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది కదా?అని హరీశ్‌రావును ఉద్దేశించి ప్రశ్నించారు... మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిపై నివేదిక ఇవ్వాలని స్పీకర్ ఆదేశించారు.. స్పీకర్‌పై జరిగినదాన్ని పక్కనపెట్టాలని చెప్పటంతోనే ఆ ఘటనను వీరు ఎంత లైట్‌గా తీసుకుంటున్నారో అర్థమవుతుందని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పాల్సిన అవసరమేంటని బీఆర్‌ఎస్ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ను దూషించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ గేట్ దగ్గర మహిళా ఎమ్మెల్యేలను ముందు పెట్టింది ఎవరూ.. మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పింది ఎవరని ప్రశ్నించారు. స్పీకర్‌ను ఆయన తల్లిని దూషించి ఇప్పుడు లేదని దబాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులపై దాడులు చేయడం సబబేనా అనినిలదీశారు. అసెంబ్లీలో రూల్ తెచ్చిందే మీరు.. మీరే పాటించరా అని విమర్శించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు లకారం భాషతో సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇక, తమ చీర లాగారు.. కొట్టారని బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలు చెబుతున్నారు.. నిజంగా మహిళా సభ్యులపై దాడి జరిగితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై కూడా కేసులు పెడతామని చెప్పారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ స్పీకర్‌ను అవమానిస్తే సహించబోమన్నారు. ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఆ వ్యాఖ్యలపట్ల వారికి కనీస పశ్చాత్తాపమే లేదన్నారు. స్పీకర్ పదవిని అవమానించడం అంటే రాజ్యాంగ వ్యవస్థనే అవమానించడమన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు మాకు కూడా సోదరీమణులే.. వారిపై దాడిని ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించమని చెప్పారు.

వార్త సంధ్య

# అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలను సుమోటుగా స్వీకరించండి

**-ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయండి**

**-కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర నరేష్ కుమార్ డిమాండ్**



సింగరేణి ప్రతినిధి,సెప్టెంబర్ 08 (వార్త సంధ్య )
నిన్న హైదరాబాద్ లో జరిగిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై తీవ్ర దుష్ప్రపద జాలంతో వాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తూ బాధ్యతయుతమైన పదవిలో ఉన్న వారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తీవ్ర మనోవేదనను కలిగించింది వివిధ వార్త ప్రచారాల్లో ఎవరైతే మాట్లాడారో వాటిని పరిశీలించి సుమోటుగా స్వీకరించి ఈ వాక్యాలు మాట్లాడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ పోలీస్ శాఖ వారిని కోరటం జరిగింది ఎస్సీ ఎస్టి లపై వాట్సాప్ మాధ్యమాల ద్వారా సోషల్ మీడియా వేదికగా అవమానించే విధంగా చిల్లర పోస్టులు పెట్టిన ఎవరైనా అవమానించిన ఇతరుల ముందు వారిని అగౌరపరిచిన ఎస్సీ ఎస్టీ పరిధిలోకి వస్తాయని తెలియజేశారు

# బీసీ-ఏ సాధనకు భవిష్యత్ కార్యాచరణపై రౌండ్‌టేబుల్ సమావేశం





**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 8. :**
సోమాజిగూడ ప్రెస్ క్లబ్ (మంగళవారం) జరిగింది ఈ సమావేశంలో బీసీ ఏ సాధన ఐక్య కార్యచరణ సమితి కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది బీసీబి ఏ సాధన ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ విలేకరుల సమావేశానికి ఈ అంశాన్ని ప్రజలకు వాస్తవ రూపంలో చేరవేయాలని ఆయన కోరారు పూర్తి వివరాల కోసం డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ బీసీ బిఏ-సాధన ఐక్యకార్యాచరణ సమితి 9676990777 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో మహేష్ ముదిరాజ్ జగన్మోహన్ ముదిరాజ్ బాబు రాజేందర్ ముదిరాజ్ ప్రొఫెసర్ యాదయ్య ముదిరాజ్ రాజయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు డాక్టర్ గుండ్ల శీను ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులను బిసి డి గ్రూప్ నుంచి ఏ గ్రూప్ లోకి మార్చడానికి ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు బీసీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మంత్రులు జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అదృష్టం మేరకు జిల్లా స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు

# తాతా మధును బర్తరఫ్ చేయాలి: పిడమర్తి రవి




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 8.**
హైదరాబాదులో మాట్లాడుతూ గతంలో ఈయన అమెరికాలో సమైక్యాంధ్ర సంఘానికి నాయకుడుగా వ్యవహరించి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేశాడు ఆ తర్వాత ఇండియాకు వచ్చి ఖమ్మంలో రాజకీయాలు చేస్తూ కేసీఆర్ మోచేతి నీళ్లు తాగి రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ ల్యాండ్ పదవులు తీసుకుని తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం చేసిండు అదేవిధంగా ఇప్పుడు గౌరవ మండలి సభ్యుడుగా ఉండి స్పీకర్ని దూషించిండు కనీసం సౌజన్య సంస్కారం లేని వ్యక్తి అమెరికాలో ఓటర్ల పని చేసిండా చిప్పలు కడిగిండా బంకులలో పనిచేసిన ఒక ఎమ్మెల్యే సాయి ఉండి పబ్బులో కూడా చేసినట్టుగా వాటర్ ట్యాంక్ దగ్గర కూడా చేసినట్టుగా ఆయన వ్యవహారం ఉంది ఇటువంటి వ్యక్తి అసెంబ్లీలో మండలలో ఉండడానికి అర్హత లేదు అతనిపైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన్ని భర్తలకు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నారు.

# చికిత్స పొందుతున్న ప్రైవేట్ డ్రైవర్... పరామర్శించిన సర్పంచ్

**రామగిరి,సెప్టెంబర్ 08**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ కు చెందిన ప్రైవేట్ డ్రైవర్ ఇటిక్యాల సారయ్య ఇటీవల ప్రమాదానికి గురయ్యాడు.రోడ్డు ప్రమాదంలో ఆయన చేతికి తీవ్ర గాయం అయింది.ఈ క్రమంలో మంగళవారం స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమవీరావు వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాద్రాపు ప్రవళిక ప్రశాంత్,వార్డు సభ్యులు అల్లి రమేష్ బత్తిని ప్రశాంత్,పున్నం మనితేజ, స్థానిక నాయకులు భోగే సతీష్,అమరగొండ శ్రీనివాస్,సుంచుల సుధాకర్,పిట్ల శేఖర్ పాల్గొన్నారు.

# స్పీకర్ ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు తీవ్ర దురదృష్టకరం

**- దళిత సంఘాల ఆగ్రహం, పదవి నుంచి బర్తరఫ్‌కు డిమాండ్**

**వార్త సంధ్య కూకట్పల్లి :**
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పీఠాన్ని అలంకరించి, సభకు అధ్యక్షత వహిస్తున్న స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాదని, యావత్ దళిత సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని దళిత సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులను, స్వేచ్ఛను ప్రసాదించినప్పటికీ, సమాజంలో కొందరి ఆధిపత్య ధోరణులు, అహంభావ ఆలోచనలు ఇంకా రూపుమాసిపోలేదనడానికి ఈ ఘటనే తాజా నిదర్శనమని ప్రజాస్వామ్యవాదులు పేర్కొంటున్నారు. రాజ్యాంగబద్ధమైన ఉన్నత పదవిలో దళిత వర్గానికి చెందిన నాయకుడు కూర్చోవడాన్ని జీర్ణించుకోలేక,




కొందరు నేతలు తమలోని వివక్షాపూరిత మనస్తత్వాన్ని బయటపెట్టుకుంటున్నారని విమర్శిస్తున్నారు.తరతరాలుగా సామాజికంగా, రాజకీయంగా అణచివేతకు గురవుతున్న దళిత వర్గాలు చట్టసభల్లో ఉన్నత స్థానాలకు ఎదిగినప్పటికీ, కొందరి ఆలోచనల్లో మార్పు రాకపోవడం విచారకరమని పలువురు నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. మాటల్లో సమానత్వం గురించి చెప్పే నాయకులు, ఆచరణలో మాత్రం కుల వివక్ష భావజాలాన్ని మోస్తున్నారని ఈ ఘటన ద్వారా స్పష్టమవుతోందన్నారు. అహంకారపూరిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధును తక్షణమే పదవి నుండి బర్తరఫ్ చేయాలని దళిత హక్కుల పోరాట సమితులు డిమాండ్ చేస్తున్నాయి. కేవలం పదవి నుంచి తొలగించడమే కాకుండా, రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ కులవివక్షను, వర్గ ద్వేషాన్ని ప్రోత్సహిస్తున్నందున ఆయనపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (గూూా) కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతున్నాయి. రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలంటే ఇలాంటి వివక్షాపూరిత వ్యాఖ్యలను ఎంతమాత్రం ఉపేక్షించకూడదని, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ ప్రయత్నాన్నైనా సమాజం తిప్పికొడుతుందని నాయకులు హెచ్చరించారు.

# దళితుడు స్పీకర్ అయిండు... స్పీకర్ దళితుడు కాదు

**-స్పీకర్‌ను రాజకీయ వివాదంలోకి లాగడం సరికాదు**

**-ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు**

**-స్పీకర్--సభ్యుడి సంబంధాన్ని వ్యక్తిగత, రాజకీయ వివాదంగా మార్చొద్దు**

**-"దళితుడు" అనే గుర్తింపును పదేపదే ప్రస్తావించడం ప్రసాద్ ని అవమానించడమే**

**-- కాసాని శ్రీనివాసరావు గౌడ**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 8.**
తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న పరిణామాలు ప్రజా సమస్యల పరిష్కారం కంటే వ్యక్తిగత, రాజకీయ ఆధిపత్య పోరాటంగా మారుతున్నాయనే భావన ప్రజల్లో వ్యక్తమవుతోందని జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ రాజయోగి కాసాని శ్రీనివాసరావు గౌడ అన్నారు.
రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, కేసీఆర్ నాయకత్వంలోని ప్రతిపక్షానికి మధ్య నెలకొన్న రాజకీయ ఘర్షణల నేపథ్యంలో ఒక సంఘటనను విస్తృత రాజకీయ వివాదంగా మార్చడం ద్వారా అసలు ప్రజా సమస్యలు పక్కదారి పట్టే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన విమర్శించారు.
"ఇది ప్రజల సమస్యల కోసం జరుగుతున్న పోరాటంగా కనిపించడం లేదు. ఒకవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు, మరోవైపు కేసీఆర్ నాయకత్వంలోని ప్రతిపక్ష రాజకీయాలు---ఈ రెండింటి మధ్య జరుగుతున్న రాజకీయ తతంగంగా ప్రజలకు కనిపిస్తోంది. కానీ తెలంగాణ ప్రజలకు కావాల్సింది రాజకీయ రచ్చ కాదు; పాలన, ఉపాధి, రైతు సంక్షేమం, విద్య, వైద్యం, యువత భవిష్యత్తుపై సమాధానాలు" అని కాసాని శ్రీనివాసరావు గౌడ అన్నారు.
స్పీకర్ పదవిని రాజకీయ వివాదంలోకి లాగొద్దు
శాసనసభ స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైన, అత్యంత గౌరవప్రదమైన పదవి. స్పీకర్‌ను ఒక పార్టీకి చెందిన రాజకీయ నాయకుడిగా మాత్రమే చూడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని ఆయన అన్నారు.
స్పీకర్--శాసనసభ్యుడి మధ్య ఉన్న సంబంధాన్ని స్పీకర్ పదవి, సభా నియమావళి, రాజ్యాంగ బాధ్యతల కోణంలోనే చూడాలి. వ్యక్తిగత సంఘటనలను ఆధారంగా చేసుకుని స్పీకర్ పదవినే అవమానించే విధంగా రాజకీయ వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమని అన్నారు.
ఒక శాసనసభ్యుడి వ్యక్తిగత ప్రవర్తన, ఒక రాజకీయ పార్టీ వైఖరి, స్పీకర్‌గా ఆయన నిర్వహించాల్సిన బాధ్యత---ఈ మూడు అంశాలను కలగలపడం సరికాదని స్పష్టం చేశారు.
"దళితుడు" అనే గుర్తింపుతోనే పదేపదే ప్రస్తావించడం ఎందుకు?
ప్రసాద్ గారిని కాంగ్రెస్ పార్టీ పదేపదే "దళితుడు" అనే గుర్తింపుతో ప్రస్తావిస్తూ రాజకీయంగా సమర్థించుకోవడం కూడా ప్రశ్నార్థకమేనని కాసాని శ్రీనివాసరావు గౌడ అన్నారు.
"ఒక వ్యక్తి సామర్థ్యం, వ్యక్తిత్వం, ప్రజాప్రతినిధిగా ఆయన చేసిన పని ఆధారంగా మాట్లాడాలి. ఒక నాయకుడిని కేవలం ఆయన కులం లేదా సామాజిక గుర్తింపుతో పదేపదే ప్రస్తావించడం ద్వారా రక్షించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? అదే సమయంలో 'దళితుడు' అనే పదాన్ని రాజకీయ కవచంగా ఉపయోగించడం ద్వారా ఆయనను మరింత ఒక కుల గుర్తింపుకే పరిమితం చేస్తున్నారనే విషయాన్ని కాంగ్రెస్ గ్రహించాలి" అని అన్నారు.
సామాజిక న్యాయం అంటే ఒక వ్యక్తిని కేవలం కుల గుర్తింపుతో రాజకీయంగా ఉపయోగించుకోవడం కాదని, ప్రతి పౌరుడికి సమాన గౌరవం, సమాన అవకాశాలు, సమాన న్యాయం కల్పించడమే నిజమైన సామాజిక న్యాయమని పేర్కొన్నారు.

**అసెంబ్లీ వెలుపల జరిగిన సంఘటనపై స్పష్టత అవసరం**

సంఘటన శాసనసభ ప్రాంగణం లేదా సభా కార్యకలాపాల వెలుపల జరిగి ఉంటే, దానిని నేరుగా శాసనసభ వ్యవహారాలతో లేదా స్పీకర్ అధికార పరిధితో ముడిపెట్టడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వం, రాజకీయ పార్టీలు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కాసాని శ్రీనివాసరావు గౌడ కోరారు.
"సభ లోపల జరిగే వ్యవహారాలు, సభా హక్కులు, సభా నియమాలు, సభ్యుల ప్రవర్తన వంటి అంశాలకు స్పీకర్‌కు ఉన్న రాజ్యాంగబద్ధమైన పరిధి ఒకటి. సభ వెలుపల జరిగిన వ్యక్తిగత లేదా శాంతిభద్రతలకు సంబంధించిన సంఘటనలకు సంబంధిత చట్టపరమైన వ్యవస్థ, పోలీసు హోం శాఖ పరిధి మరోటి. ఈ రెండు పరిధులను కలిపి చూడటం వల్లే అనవసరమైన రాజకీయ వివాదం ఏర్పడుతోంది" అని ఆయన అన్నారు.అయితే సంఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు, వీడియోలు, సాక్ష్యాలు, చట్టపరమైన అంశాలు పరిశీలించిన తర్వాతే బాధ్యత ఎవరిది అనే విషయంపై తుది నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు.

**ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించొద్దు**

తెలంగాణలో నిరుద్యోగం, రైతుల ఆర్థిక ఇబ్బందులు, యువతకు ఉపాధి, విద్యార్థుల సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళల ఆర్థిక భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ప్రభుత్వ ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల సంక్షోభం వంటి అనేక సమస్యలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు."ప్రజలు ఓట్లు వేసింది నాయకులు ఒకరినొకరు తిట్టుకోవడానికి కాదు. తమ జీవితాలను మెరుగుపరచడానికి. అసెంబ్లీ బయట జరిగిన ఒక సంఘటనను రోజుల తరబడి రాజకీయ యుద్ధంగా మార్చి ప్రజా సమస్యలను మరుగున పడేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు" అని అన్నారు.
రేవంత్ రెడ్డి ప్రభుత్వం అయినా, కేసీఆర్ నాయకత్వంలోని ప్రతిపక్షం అయినా ప్రజల ముందుకు వచ్చి ఉద్యోగాలు ఎప్పుడు? రైతు ఆదాయం ఎలా పెంచుతారు? యువతకు ఉపాధి ఎలా కల్పిస్తారు? గ్రామాల ఆర్థిక వ్యవస్థను ఎలా బలోపేతం చేస్తారు? విద్య, వైద్య రంగాలను ఎలా మెరుగుపరుస్తారు? అనే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**రాజకీయ రచ్చ కాదు -- ప్రజా రాజ్యం కావాలి**

తెలంగాణలో ప్రజలు కొత్త రాజకీయ సంస్కృతిని కోరుకుంటున్నారని, వ్యక్తిగత ఆరోపణలు, పరస్పర దూషణలు, కుల గుర్తింపుల రాజకీయాల కంటే విధానాలు, అభివృద్ధి, బాధ్యతాయుతమైన పాలన ప్రధానంగా ఉండాలని జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు కాసాని శ్రీనివాసరావు గౌడ అన్నారు.
"ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయ తతంగాలకు ఇక స్వస్తి చెప్పాలి. రాజ్యాంగ పదవులకు గౌరవం ఇవ్వాలి. వ్యక్తులను వారి కులం, వర్గం ఆధారంగా కాకుండా వారి పనితీరు ఆధారంగా అంచనా వేయాలి. సభలోనైనా, సభ వెలుపలనైనా చట్టం తన పని తాను చేసుకునేలా రాజకీయ పార్టీలు వ్యవహరించాలి. తెలంగాణ ప్రజల అసలు సమస్యలపై చర్చకు రావాలి." అని కేఎస్ఆర్ గౌడ పేర్కొన్నారు.

# డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో శిశువు మృతదేహం లభ్యం

**- కెపిహెచ్‌బిలో ఘటన**

**వార్తా సంధ్య కూకట్పల్లి :**
కెపిహెచ్‌బి కాలనీ పరిధిలోని బాలాజీనగర్ డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో మంగళవారం ఒక నవజాత శిశువు మృతదేహం కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. బాలాజీనగర్ సెక్షన్ (కూకట్‌పల్లి సర్కిల్) పరిధిలోని డిఆర్సి కాలనీ, హెచ్.నెంబర్ 14 వద్ద మురుగునీరు పొంగిపొర్లుతోందని సెప్టెంబర్ 7న జలమండలికి ఫిర్యాదు (టోకెన్ నంబర్: 3220) అందింది. ఈ



ఫిర్యాదు ఆధారంగా సెప్టెంబర్ 8న జలమండలి సిబ్బంది సమస్యను పరిష్కరించడానికి ఘటనా స్థలానికి చేరుకున్నారు. హెచ్ ఐ జి -14 మరియు లోటస్ హాస్పిటల్ సందులోని మ్యాన్‌హోల్ చాంబర్‌ను తెరిచి పూడిక తీస్తుండగా, అందులో ఒక పసిపాప మృతదేహం కనిపించింది. దీంతో వెంటనే జలమండలి మేనేజర్ వై. సునీత స్థానిక కెపిహెచ్‌బి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కెపిహెచ్‌బి పోలీసులు బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

vaartha sandhya వార్త సంధ్య తెలుగు దిన పత్రిక నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com epaper.vaarthasadhya.com

## సంపాదకీయం

# రిటైర్మెంట్ కన్నా జడ్జీల అనుభవమే మిన్న




అనుభవజ్ఞులైన న్యాయమూర్తులు పదవీ విరమణ చేయడంవల్ల న్యాయపరమైన అనుభవం కోల్పోతున్నందున వారి పదవీ విరమణ వయస్సును పెంచడం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యంత అవసరమని సుప్రీం కోర్టు అభిప్రాయపడుతోంది. ముఖ్యంగా జిల్లా న్యాయవ్యవస్థలో పదవీ విరమణ వయస్సును పెంచాలని సూచిస్తోంది. దేశం మొత్తం మీద పెండింగ్ కేసుల సంఖ్య ఐదు కోట్లు దాటిపోయిన నేపథ్యంలో సుప్రీం కోర్టు ఈ ప్రతిపాదన చేయడం ఆలోచించాల్సిందే. అలా చేయకపోతే ప్రజలకు సకాలంలో న్యాయం అందించడం ఒక భ్రమగా మిగిలిపోతుందని అత్యున్నత న్యాయస్థానం హెచ్చరిస్తోంది. ఈ మేరకు జిల్లా న్యాయవ్యవస్థ లోని న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచే అంశంపై సుప్రీం కోర్టు ప్రయత్నాలు ప్రారంభించింది. దేశంలోని అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను సేకరించడం ప్రారంభించింది. ఈ విధంగా పదవీ విరమణ వయస్సును పెంచాలని సుప్రీం కోర్టు గట్టిగా పట్టుపట్టడానికి ప్రధాన కారణం న్యాయాధికారులు సాధారణ ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ వయసులో న్యాయ వ్యవస్థలోకి ప్రవేశిస్తారని, అందువల్ల వారిని ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో నేరుగా పోల్చడం సరికాదని అభిప్రాయపడింది. అనుభవజ్ఞులైన న్యాయాధికారులను కొనసాగించడం వల్ల కేసుల పెండింగ్ తగ్గిపోతుందని భావిస్తోంది. ఈ ఏడాది మార్చి 31న, ఆ తర్వాత రిటైరైన న్యాయాధికారులకు తిరిగి విధుల్లో చేరే అవకాశం కల్పించాలని, ఒకవేళ వారు ఇతర విధుల్లో చేరని పక్షంలో ఈ వెసులుబాటు వర్తింప చేయాలని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయవ్యవస్థకు సంబంధించి రాష్ట్రాల్లో నియామకాలు జరిగినప్పటికీ, మంజూరైన అన్ని పోస్టులూ భర్తీ కాలేదు. అందువల్ల ఉండాల్సిన సిబ్బంది సంఖ్యకు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది సంఖ్యకు మధ్య పెద్ద తేడా కనిపిస్తోంది. న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సు పెంపుపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు రాష్ట్రాలకు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం కోర్టు చేసిన ఈ సూచనలకు ఇప్పటివరకు కేవలం ఏడు రాష్ట్రాలు మాత్రమే సానుకూలంగా స్పందించాయి. మిగతా రాష్ట్రాలు ఈ విషయంలో సందేహంగా ఉండటం, ఆసక్తి చూపకపోవడం జరుగుతోంది. తెలంగాణ హైకోర్టు న్యాయాధికారుల రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని సిఫారసు చేయగా, తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తోంది. తమిళనాడు ప్రభుత్వం ఈ పెంపునకు అభ్యంతరం లేదని తెలియజేసింది. తమిళనాడు హైకోర్టు కూడా రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచేందుకు నిర్ణయం తీసుకుంది. అయితే 60 ఏళ్ల వయస్సులో సామర్థం/అర్హతను పరిశీలించే ప్రక్రియ ఉండాలని సూచించింది. న్యాయాధికారుల పదవీ విరమణ వయసు పెంపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలైన ఢిల్లీ, జమ్మూకశ్మీర్, తమ నిర్ణయంపై పునరాలోచన చేయాలని ధర్మాసనం కోరింది. ఈ రాష్ట్రాలు సంకోచించడానికి కారణం ఏమిటంటే ఈ పదవీ విరమణ వయసును పెంచడంవల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై పడే ఆర్థిక భారం గురించి అవి ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. న్యాయాధికారుల పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచితే రాష్ట్ర ప్రభుత్వ ఇతర శాఖల్లోని ఉద్యోగులు కూడా తమ పదవీ విరమణ వయసును పెంచాలని, సమానత్వం పేరుతో డిమాండ్ చేస్తారేమో అని ఆయా రాష్ట్రాలు భయపడుతున్నాయి. ఈ రాష్ట్రాలు వ్యక్తం చేసిన భయాందోళనలు పూర్తిగా తప్పుగా అర్థం చేసుకున్నవే అని కోర్టు వ్యాఖ్యానిస్తోంది. న్యాయమూర్తుల పదవీ విరమణ వయసును పెంచడంవల్లవారికి మరో రెండు లేదా ఐదు సంవత్సరాల పాటు వారి పే స్కేలులో గరిష్ఠ జీతం చెల్లించాల్సి రావచ్చు. అలాగే పదవీ విరమణ సమయంలో ఇవ్వాల్సిన ప్రయోజనాల ఖర్చు కూడా పెరగవచ్చు. దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై కొంత అదనపు ఆర్థిక భారం పడుతున్నప్పటికీ అనుభవజ్ఞులైన న్యాయాధికారులు మరికొంత కాలం పని చేయడంవల్ల న్యాయవ్యవస్థకు, సమాజానికి కలిగే ప్రయోజనం, ఆ ఖర్చుతో పోలిస్తే చాలా ఎక్కువ. రిటైర్మెంట్ వయస్సు 60 ఏళ్లుగా ఉంటే పాత న్యాయాధికారులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు చెల్లించడంతోపాటు కొత్త వారిని నియమించి వారికి జీతాలు కూడా ఇవ్వాల్సి వస్తుంది. దీనివల్ల ప్రభుత్వంపై రెండు రకాల ఆర్థిక భారం పడుతుంది. కానీ రిటైర్మెంట్ వయస్సును 62కు పెంచితే అనుభవజ్ఞులైన అధికారులు మరో రెండు సంవత్సరాలు పని చేస్తారని, అందువల్ల వారి రిటైర్మెంట్ తర్వాత చెల్లించాల్సిన మొత్తాన్ని ప్రభుత్వం తర్వాత చెల్లించవచ్చని, తద్వారా తక్షణ ఆర్థిక భారం తగ్గుతుందని కోర్టు చెబుతోంది. స్వతంత్రంగా, సమర్థవంతంగా పని చేయగల న్యాయాధికారులను నియమించడం చాలా కష్టమైన పని. వివిధ రాష్ట్రాల్లో చేపట్టిన చాలా నియామక ప్రక్రియలు ఆశించిన స్థాయిలో ఫలితాలను సాధించలేకపోయాయి. మద్రాస్ హైకోర్టుతోసహా కొన్ని హైకోర్టులు పదవీ విరమణ వయస్సు పెంపును అనర్హులైన, లేదా పనితీరు సరిగ్గా లేని న్యాయాధికారులు దుర్వినియోగం చేసుకోకుండా ఉండేందుకు 'వివేకంతో' కొన్ని నిబంధనలు/ షరతులను ప్రవేశ పెట్టాయి. పదవీ విరమణ వయస్సును పెంచే ముందు న్యాయాధికారుల పనితీరును హైకోర్టులు సమగ్రంగా పరిశీలించాలన్న సిఫార్సులు వచ్చాయి. అనుభవం ఉన్న న్యాయాధికారులను అలాగే ఉంచుతూ, పనితీరు సరిగ్గా లేని లేదా అవసరం లేని వారిని తొలగిస్తే, కొత్తగా ప్రతిభావంతులైన యువ న్యాయాధికారులకు అవకాశాలు లభిస్తాయని, దాంతో న్యాయవ్యవస్థ మరింత చురుకుగా, శక్తివంతంగా మారుతుందని సుప్రీం కోర్టు చెప్పింది.

# జాడలేని చినుకు



తెలంగాణ రాష్ట్రంలో వర్షాకాలం తరుణం దాటిపోతున్నా తరువులు తలవంచి కనపడుతున్నాయి. పచ్చదనం పలచబడింది. చెరువులు మునుపెన్నడూ లేని విధంగా వేసవి కాలంలో మాదిరిగా డెడ్ స్టోరేజీలోనే కనపడుతున్నాయి. ఎక్కడా వరిపంట దుక్కి కూడా దున్నిన జాడలేదు. కాల్వలు నీరు లేక వెలవెలపోతున్నాయి. భూగర్భ జలాలు ప్రమాద సంకేతాలు చూపిస్తున్నాయి. దేశంలోని 29 రాష్ట్రాలలో ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ తెలంగాణలో మరింత ఎక్కువ కనిపిస్తుంది. కేవలం 60 -100 సెంటీమీటర్ల సగటు వర్షపాతం, సముద్ర మట్టానికి 300- 600 మీటర్ల ఎత్తు ఉండే దక్కన్ పీఠభూమి ప్రాంతం కావడం వలన తెలంగాణ ప్రధానంగా వర్షాధారంపై ఆధారపడే ప్రాంతం. వర్షాలే లేవు. ఉన్నా తుంపర జల్లులు, మరోవైపు ఉక్కతీత ఓ విచిత్రమైన వేడి వాతావరణం తెలంగాణలో ఉంది. అసలు ఎల్‌నినో అంటే ఏమిటి? పర్యావరణ విధ్వంసం మూలంగా ఏర్పడే ప్రకృతి విపత్తు! మనకు మెజారిటీ వర్షపాతం నైరుతి రుతుపవనాలు నుండి వస్తుంది.పసిఫిక్ మహాసముద్రంలో నెలకొన్న వేడి వాతావరణం నైరుతి రుతుపవనాలను భూమి మీదకు రాకముందే ఆకాశంలోనే మింగేసి వర్షం ఆశలు ఆవిరి చేయడమే ఎల్‌నినో అంటాము. సాధారణ సగటు వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం దీనివలన నమోదు అవుతుంది. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం అంచనా వేయడానికి రెండు సంస్థలపై ఆధారపడతారు. 1). ఇండియన్ మెట్రాలజికల్ డిపార్టుమెంట్ (ఐఎండి) దీనిద్వారా గాలిలో వాతావరణ పరిస్థితి కొలమానంగా వాడతాం 2). భారత జాతీయ సముద్ర సమాచార సేవలు కేంద్రం (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషియన్ ఇన్ఫర్‌మేషన్ సర్వీసెస్ ఇది హైదరాబాద్‌లోనే ఉంది. 1999 నుండి పని చేస్తుంది. ఈ రెండు సంస్థల అంచనా ప్రకారం ఎల్‌నినో ప్రభావం తెలంగాణలో అధికంగా ఉంది. వర్షాకాలంలో కూడా 44 డిగ్రీల వాతావరణం కొనసాగుతుంది. ఇదే పరిస్థితి 2027 మార్చి మాసం వరకు కొనసాగే అవకాశం ఉందని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. సగటు వర్షపాతం 131.4 మి.మీటర్ల కంటే 15% లోటుతో 111.6 మిల్లీమీటర్లు మాత్రమే నమోదు అయింది. ఇది 2025, 2024 కంటే తక్కువ వర్షపాతం. 2024తో పోల్చితే సాధారణ వర్షపాతం కంటే సుమారు 40 శాతం తక్కువ? అందులో ఖమ్మం, వరంగల్, నల్గొండ, సూర్యాపేట, జనగాం, హన్మకొండ, మహబూబాబాద్, వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్, అదిలాబాద్ జిల్లాలో మరింత తక్కువ వర్షపాతం నమోదైంది. వర్షాకాలంలో తెలంగాణలోని 33 వేల చెరువులు, కుంటలు, తటాకాలు డెడ్ స్టోరేజ్ లో కనిపిస్తుండగా, నాగార్జునసాగర్ ఎడమకాల్వ, శ్రీరాం సాగర్ కాల్వలు నీళ్ళు వదలక వట్టిపోయి కనిపిస్తున్నాయి. ఇంతవరకు నీరు పారిన వర్షం పడలేదు అంటే అతిశయోక్తి కాదు! మనుషులు మాత్రమే కాదు, పశువులు, జంతువులు, ఒక రకంగా పక్షులు జీవన శైలిపైన సైతం ఈ ఎల్‌నినో ప్రభావం ఒక రకంగా ఎక్కువనే ఉంటుంది గ్రామీణ, పట్టణ చెరువులపై ఆధారపడిన మత్స్యపరిశ్రమ దెబ్బతినే స్టేజీలోనే ఉంది. ఒక్క నీటి కొరత మాత్రమే కాదు అసాధారణ వాతావరణం, కరువు పరిస్థితి ఎదుర్కోవాల్సి రావచ్చును. ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావంకు తట్టుకునే ఆరుతడి పంటలు వేసుకోమని చెబుతున్నప్పటికీ, వర్షాభావం వలన భూగర్భ జలాలు అడుగంటిపోతున్న పరిస్థితి ఉంది. 2014లో 16 లక్షల గొట్టపు బావులు ఉండగా ప్రస్తుతం 31 లక్షలకు ఆ సంఖ్య పెరిగింది. జల విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడం, భూగర్భ జలాలు పడిపోవడం వలన గొట్టపు బావులు సేద్యం కూడా ప్రశ్నార్థకం అవుతుంది. చాలా చోట్ల బోరుబావులు ఉన్నపళంగా ఎండిపోతున్నాయి. ఇదే జరిగితే తెలంగాణలో సాగునీటి పరిస్థితి సరే! తాగునీటి సమస్య సైతం ముంచుకొస్తున్న ప్రమాద సంకేతంగా ఉంది.తెలంగాణలో నెలకొన్న ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో స్వల్పకాలిక పంటలు సరేసరి! దీర్ఘకాలిక పంటలైన, నీటి అవసరం ఎక్కువగా ఉన్న 2.70 లక్షల ఎకరాల్లో ఉన్న పామాయిల్ పంట, 11.91 లక్షల ఎకరాల్లో సేద్యం అవుతున్న ఉద్యానవన పంటలు, ముఖ్యంగా మామిడి, బత్తాయి, ద్రాక్ష, ఖర్జూరం, కొబ్బరి, కూరగాయలు సాగుకు సైతం ఎల్‌నినో ప్రభావంతో ఆటంకాలు ఏర్పడడంతోపాటు, దిగుబడిపై సైతం ప్రబావం చూపే అవకాశం ఉంది. ఇక దేశంలోనే ఆహారం ధాన్యాల ఉత్పత్తి, ముఖ్యంగా వరి పంటలో అగ్రస్థానంలో ఉన్న తెలంగాణలో నెలకొన్న పరిస్థితి ఆందోళనకు గురి చేస్తుంది. 91 లక్షల ఎకరాల్లో సేద్యం కావలసిన వరిపంట ప్రస్తుతం 38.81లక్షల ఎకరాలకు పడిపోయింది. ప్రతి ఏటా ఒక్క ఖరీఫ్ సీజన్‌లోనే తెలంగాణ రాష్ట్రం లో 26.82 లక్షల ఎకరాల్లో దొడ్డురకం వడ్లు, 40.78 లక్షల ఎకరాల్లో సన్న రకం వడ్లు పండిస్తున్నారు. తెలంగాణప్రత్యేక వార్తలు క్వింటాళ్ళకు 500 రూపాయలు బోనస్ మూలంగా తెలంగాణ లోనే సన్నరకం వరి ఉత్పత్తి ఘననీయంగా పెరిగింది. ఏకంగా 148.3 లక్షల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి స్థితికి మనం చేరుకున్నాము. కానీ, ప్రస్తుతం ఎల్‌నినో మూలంగా రికార్డుస్థాయిలో సహజంగా ఆహార భద్రతకు కీలకం అయిన వరిపంట సేద్యం సగానికి సగం తగ్గిపోవడం అంటే చాలా కరువు పరిస్థితి తల ఎత్తే అవకాశం కనిపిస్తోంది. పోనీ రబీలోనైనా వరి పండుతుంది అనే అంశాలపై నీళ్ళు చల్లే విధంగా ఎల్‌నినో ప్రభావం రబీ సీజన్‌కు చివరి దశ అయిన మార్చి 2027 వరకు కొనసాగుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఏరకంగా చూసినా తెలంగాణలో నెలకొన్న విపత్కర పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం స్ఫురద్రూప దృష్టితో, ముందస్తు సాంత్వన చర్యలు తీసుకోవాల్సిన అవసరం గుర్తుచేస్తుంది. ఆరుతడి పంటలు ప్రస్తుత వాతావరణం పరిస్థితిలో దెబ్బతింటున్నాయి. చీడపీడల స్థితి పెరిగింది. దిగుబడిపై వాతావరణం ప్రభావం ఉంది. ఆరుతడి పంటలు వేయమని సలహా ఇచ్చి ఊరుకుంటే సరిపోదు. నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ జలాలతో తెలంగాణలో ఉన్నా చెరువులు కుంటలు అన్ని నింపాలి. మేడిగడ్డ పిల్లర్లు యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేసి కాళేశ్వరం ప్రాజెక్టును కరువు పరిస్థితిలో వినియోగంలోనికి తేవాలి. ఎల్‌నినో పరిస్థితిలో నీటి యాజమాన్య పద్ధతులు, విద్యుత్ వినియోగం సూచికలుపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. భూగర్భ జలవనరుల విచ్చలవిడి వినియోగం విషయంలో కూడా సామాజిక చైతన్యం అవసరం ఉంది. ఎల్‌నినో కూడా ప్రకృతి విపత్తునే కనుక రైతులు, వ్యవసాయ కూలీలకు ప్రత్యామ్నాయ అవకాశాలు మెరుగుపరచవలసి ఉంటుంది. రైతుబీమా, పంటల బీమా లాంటి పథకాలు రైతులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసి ఉంటుంది. చేతులు కాలాక ఆకులు పట్టుకునే విధానాలకు బదులు ముందుచూపుతో యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం భూగర్భ జలవనరులు, విద్యుత్ వాడకం, పంటలు నియంత్రణ, ఆహార భద్రత తదితర విషయాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉంది. అది తక్షణ కర్తవ్యం కూడానూ!

## మహిళల అక్షరాస్యతే

# సమానత్వానికి పునాది

భారతదేశం విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యం ప్రాథమిక విద్య అందరికీ సమానంగా అందడంపైనే ఆధారపడి ఉంది. గత రెండు దశాబ్దాలుగా బడుల్లో చేరే పిల్లల సంఖ్య పెరిగినప్పటికీ, స్త్రీ, పురుషుల అక్షరాస్యత మధ్య ఉన్న వ్యత్యాసం ఇప్పటికీ సమాజంలో ఒక ప్రధాన సమస్యగా కొనసాగుతోంది. అధికారిక గణాంకాలు పరిశీలిస్తే ఈ అంతరం స్పష్టంగా కనిపిస్తుంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 ప్రకారం పురుషుల అక్షరాస్యత 84.4 శాతంగా ఉండగా, స్త్రీల అక్షరాస్యత కేవలం 71.5 శాతంగా నమోదైంది. అంటే దాదాపు 13 శాతం మేర వ్యత్యాసం ఉంది. గత జనాభా లెక్కల ప్రకారం చూసినా స్త్రీల అక్షరాస్యత 64.6 శాతానికే పరిమితమైంది. ఇది కేవలం గణాంకాల సమస్య మాత్రమే కాదు... సమాజంలో లోతుగా పాతుకుపోయిన పితృస్వామ్య భావజాలం, వ్యవస్థాగత నిర్లక్ష్యానికి నిదర్శనం. పురుషుల కంటే స్త్రీలలో అక్షరాస్యత తక్కువగా ఉండటానికి బలమైన సామాజిక, ఆర్థిక కారణాలు ఉన్నాయి. పరిమిత ఆర్థిక వనరులు ఉన్న కుటుంబాల్లో మొదట మగ పిల్లల చదువుకే ప్రాధాన్యం ఇస్తారు. ఆడపిల్లలను ఇంటి పనులకు, చిన్న పిల్లలను చూసుకోవడానికి, వ్యవసాయ పనులకు పరిమితం చేసే ధోరణి ఇంకా కొనసాగుతోంది. ప్రాథమిక విద్య దాటి మాధ్యమిక విద్యకు వచ్చేసరికి ఆడపిల్లలు బడి మానేసే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లకు దూరంగా ఉండే హైస్కూళ్లు, సురక్షితమైన రవాణా సౌకర్యాలు లేకపోవడం, పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేకమైన మరుగుదొడ్లు లేకపోవడం వంటి సమస్యలు వారిని చదువుకు దూరం చేస్తున్నాయి. దీనికితోడు కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్న బాల్య వివాహాలు ఆడపిల్లల భవిష్యత్తును ప్రాథమిక స్థాయిలోనే ముగించేస్తున్నాయి.

మహిళల్లో నిరక్షరాస్యత సమాజంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. తల్లుల




చదువుకు, పిల్లల ఆరోగ్యానికి ప్రత్యక్ష సంబంధం ఉంది. చదువు లేకపోవడం వల్ల ప్రసవ సమయ మరణాలు పెరగడం, పిల్లల్లో పోషకాహార లోపం, టీకాలు సకాలంలో వేయించకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఆర్థికంగా చూస్తే, దేశ కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యం చాలా తక్కువగా ఉండటానికి నిరక్షరాస్యతే ప్రధాన కారణం. కనీస చదువు లేకపోవడం వల్ల మహిళలు తక్కువ వేతనాలతో కూడిన అసంఘటిత రంగ పనులకే పరిమితమవుతున్నారు.

దీనివల్ల ఆర్థిక స్వతంత్రత కోల్పోవడమే కాకుండా, బ్యాంకింగ్, డిజిటల్ సేవలను ఉపయోగించుకోవడం, గృహహింస వంటి సమస్యలను చట్టబద్ధంగా ఎదుర్కొనే చైతన్యం వారికి కొరవడుతోంది.

ఈ సవాళ్లను అధిగమించడానికి బడుల్లో చేరికల సంఖ్య కంటే బాలికలు చదువును కొనసాగించేలా పక్కా ప్రణాళికలు అమలు చేయాలి. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో రక్షిత తాగునీరు, పరిశుభ్రమైన ప్రత్యేక మరుగుదొడ్లు, ఉచిత రవాణా సౌకర్యాలను కల్పించాలి. ఆడపిల్లలు ఉన్నత పాఠశాల చదువు పూర్తి చేసేలా కుటుంబాలకు ప్రోత్సాహకాలు, నగదు బదిలీ పథకాలను విస్తరించాలి. చదువుకునే వయస్సు దాటిపోయిన మహిళల కోసం స్వయం సహాయక సంఘాల ద్వారా డిజిటల్, ఆర్థిక అంశాలతో కూడిన ప్రత్యేక వయోజన విద్యా కార్యక్రమాలను నిర్వహించాలి. గ్రామ పంచాయతీలు బడి మానేసిన బాలికలను గుర్తించి, వారిని మళ్లీ చదువుల బాట పట్టించేలా స్థానిక యంత్రాంగాన్ని బాధ్యులను చేయాలి. సమాజంలో సగభాగమైన మహిళలను చదువుకు దూరం చేసి దేశ సమగ్రాభివృద్ధి సాధ్యం కాదు.

# ఐబీడీ వేధిస్తుందా?



టీనేజ్‌లోకి అడుగుపెడుతున్న సమయంలో ఎంతోమందిని వేధించే సమస్య ఇన్‌ఫ్లమేటరీ బౌల్ డిసీజ్. ఇది కేవలం జీర్ణవ్యవస్థకు సంబంధించిన తాతాలిక అనారోగ్యం మాత్రమే కాదు. జీవిత గమనాన్ని, భవిష్యత్తును ప్రభావితం చేసే దీర్ఘకాలిక సమస్య. శరీర రోగనిరోధక వ్యవస్థ అసహజంగా స్పందించి జీర్ణవ్యవస్థలో నిరంతర మంట, వాపు కలిగించినప్పుడు ఐబీడీ వస్తుంది. చిన్నపిల్లలు, టీనేజర్లలో ఐబీడీని సకాలంలో గుర్తించకపోతే వారి శారీరక వికాసం దెబ్బతింటుంది. జీర్ణవ్యవస్థలో నిరంతరం వాపు ఉండటం వల్ల తిన్న ఆహారంలోని పోషకాలు శరీరానికి అందవు. ఫలితంగా బరువు పెరగడం కష్టమవుతుంది. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి సరైన చికిత్స అందిస్తే శారీరక పెరుగుదల, ఆరోగ్య సమతుల్యత దెబ్బతినకుండా కాపాడవచ్చు.వయసుకు తగ్గ శరీర నిర్మాణం, సత్తువ లేకపోవడం, తరచూ విసర్జనకు వెళ్లాల్సి రావడంతో బాధితులు నలుగురిలోకి వెళ్లడానికి వెనుకాడతారు. ఇతరులు ఏమనుకుంటారోననే భయపడుతుంటారు. ఫలితంగా మానసిక ఆందోళన, డిప్రెషన్‌కు గురయ్యే అవకాశముంది. ఈ సమయంలో కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచి లభించే మద్దతు చాలా అవసరం. బయటికి వెళ్లేముందు వాష్‌రూమ్‌లు ఎకడ ఉన్నాయో తెలుసుకోవాలి. పాఠశాలలు లేదా పనిచేసే చోట ముందే తమ ఆరోగ్య పరిస్థితిని వివరించి వెసులుబాట్లు కోరడం అవసరం. నమ్మకమైన స్నేహితులు, ఉపాధ్యాయులు, సహోద్యోగులతో పరిస్థితిని పంచుకోవడం వల్ల అపోహలు తొలిగిపోతాయి. సరైన వైద్యం, జీవనశైలి మార్పులతో సాధారణ, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చు.

# ఇవి తింటే.. ఆర్థరైటిస్ పరార్

**వయసుతో వచ్చే ఎన్నో సమస్యల్లో ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు బాగా వేధిస్తుంటాయి. భరించలేని ఈ నొప్పులు మనిషి జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. శరీరంలోని అధికవేడి ఇందుకు ముఖ్య కారణం. రోజూ తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకుంటే వేడి, కీళ్ల వాపు, నొప్పులు తగ్గుతాయి.**



పచ్చి బొప్పాయి: సాధారణంగానే పచ్చి బొప్పాయిలో పపెయిన్ అనే యాంటి ఇన్‌ఫ్లమేటరీ కాంపౌండ్ ఉంటుంది. అది కీళ్ల నొప్పి, కండరాలు పట్టేయడం వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఆర్థరైటిస్‌తో బాధపడే వాళ్లు పచ్చి బొప్పాయిని తరచూ తీసుకోవాలి. పరగడుపున బొప్పాయి పండును తీసుకున్నా ఉపశమనం లభిస్తుంది.

తెల్ల నువ్వులు: ఇందలోని క్యాల్షియం, కాపర్ ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. ఎక్కువ క్యాల్షియాన్ని అందించడంలో తెల్ల నువ్వులు ముందు వరుసలో ఉంటాయి.


మునగ: ఇందులోని క్యాల్షియం, ఫాస్ఫరస్ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అలాగే మునగలోని యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఆర్థరైటిస్, గాయపడిన ఎముకల చికిత్సలో తోడ్పడతాయి.

నానబెట్టిన అంజీరా: ఎండిన అంజీరాల్లో ఫైటోకెమికల్స్, పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి అప్పటికే ఇబ్బంది పెడుతున్న ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గించి, కొత్త సమస్య రాకుండా చేస్తాయి. అయితే, ఎండిన అంజీరా కాకుండా వాటిని నానబెట్టి తింటే ఆరోగ్యానికి మంచిది.


చియా గింజలు: ఈ గింజల్లో ఆల్ఫా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో బాధపడేవాళ్లు ఈ గింజలను రోజూ నీళ్లలో నానబెట్టుకుని తాగాలి.

మెంతులు: వీటిలోని లినోలెనిక్, లినోలిక్ ఆమ్లాలు కీళ్లనొప్పిని తగ్గిస్తాయి. ఒక టీస్పూన్ మెంతులను కప్పు నీళ్లలో బాగా మరిగించి, వడగట్టిన తర్వాత ఆ నీళ్లను తాగితే మంచి గుణం కనిపిస్తుంది.

# చల్లటి రోజుల్లో కాస్త తక్కువగా



శరీరానికి నీటి అవసరం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఇప్పుడు చల్లని వాతావరణం ఉంటున్నది. ఇక ముందు చల్లదనం ఇంకా పెరుగుతుంది. కాబట్టి వర్కవుట్స్ చేసేముందు తాగే నీళ్లు కాస్త తగ్గించాలి. సాధారణంగా ఉదయాన్నే రెండు గ్లాసుల నీళ్లు తాగాలి. నిమ్మరసం, తేనె కలుపుకొని తాగాలనే నియమాలు పాటించేవాళ్లు ఎప్పుడూ ఒక కొలమానం పెట్టుకుని తాగుతుంటారు. జీర్ణవ్యవస్థలో ఒత్తిడి పెంచడం ద్వారా విరేచనం సాఫీగా వచ్చేందుకు ప్రయత్నించేవాళ్లు కూడా ఎక్కువగా నీళ్లు తాగుతారు.ఈ అలవాట్లు ఉంటే వ్యాయామం చేసేప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు శరీరం కోల్పోయే నీరు తక్కువగా ఉంటుంది. ఆ నీరు జీర్ణాశయం, మూత్రాశయం చేరినప్పుడు వర్కవుట్స్ చేస్తే అసౌకర్యంగా ఉంటుంది. సరిగా చేయలేరు. వాతావరణం ఏ రోజు చల్లగా ఉంటే ఆ రోజు నీళ్లు తక్కువగా తాగాలనే నియమం తప్పక పాటించాలి. ఎండ ఉంటే ఎక్కువ నీళ్లు తాగాలి. కాబట్టి నీళ్లు తాగిన తర్వాత కాస్త ఆలస్యంగా వర్కవుట్స్ మొదలుపెట్టాలి. నీటి యాజమాన్యం మొక్కల పెంపకానికే కాదు శరీరా ఆరోగ్యానికీ అవసరమే!



## మూడు అలవాట్లు.. పదమూడేండ్ల ఆరోగ్యం!

వయసు పెరిగేకొద్దీ జ్ఞాపకశక్తి తగ్గడం సహజమే అనుకుంటాం. కానీ, జీవితంలో కొన్ని అనారోగ్య సమస్యలను నియంత్రించగలిగితే, డిమెన్షియా (చిత్త వైకల్యం) లేకుండా గడిపే సంవత్సరాలను పెంచుకోవచ్చా... అనే ప్రశ్నకు సమాధానం వెతికిన తాజా పరిశోధన ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. అమెరికాకు చెందిన న్యూరాలజీ అనే వైద్య పత్రిక ఇటీవల ప్రచురించిన పరిశోధన వివరాల ప్రకారం, మధ్య వయసులో పొగతాగడం, అధిక రక్తపోటు, మధుమేహం ఉన్నవారిలో భవిష్యత్తులో చిత్త వైకల్యం లేకుండా గడిపే సంవత్సరాలు తగ్గుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు.ఇందులో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే... పరిశోధకులు కేవలం వృద్ధాప్యంలో కనిపించే సమస్యలను మాత్రమే పరిశీలించలేదు. మధ్య వయసులోని ఆరోగ్య పరిస్థితులు తర్వాతి జీవితంలోని మెదడు ఆరోగ్యంతో ఎలా ముడిపడి ఉంటాయో గమనించారు. అంటే మెదడు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాల్సిన సమయం వృద్ధాప్యం వచ్చిన తర్వాత కాదు... అంతకంటే ముందే మొదలవుతుందన్న ఆలోచనకు ఈ పరిశోధన బలం చేకూరుస్తున్నది. 45 నుంచి 65 సంవత్సరాల మధ్య కాలంలో, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను వైద్యుల సూచనలతో నియంత్రించుకోవడం, పొగతాగడం మానేయడం వంటి మార్పులు గుండె ఆరోగ్యానికే కాకుండా భవిష్యత్తులో మెదడు ఆరోగ్యానికి ఉపయోగపడే అవకాశం ఉందని ఈ పరిశోధన సూచిస్తున్నది.ఆరోగ్య పరీక్షలు బుక్ చేయండి పరిశోధనలో భాగంగా న్యూయార్క్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు 55 ఏండ్ల వయసు కలిగి, డిమెన్షియా లేని 12 వేల మందిని దాదాపు దశాబ్దం పాటు పరిశీలించారు. వీళ్లు ప్రస్తావించిన మూడు అలవాట్లను సక్రమంగా పాటించగలిగితే మన జీవితంలో సుమారు 13 సంవత్సరాల పాటు డిమెన్షియా లేకుండా గడపవచ్చని చెబుతున్నారు. చిత్త వైకల్యానికి వయసు, జన్యువులు, జీవనశైలి, ఇతర అనారోగ్య సమస్యలు కూడా కారణమవుతాయి. కాబట్టి మెదడును కాపాడుకోవడం అంటే కేవలం జ్ఞాపకశక్తి వ్యాయామాలు చేయడం కాదు... మధ్య వయసు నుంచే మొత్తం శరీర ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం కూడా అన్నమాట!

# కాకినాడ వైసీపీలో ప్రకంపనలు.. పార్టీని వీడిన కీలక సీనియర్ నేత నెక్కంటి సాయి ప్రసాద్

- -పార్టీకి రాజీనామా చేసిన వైసీపీ జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి నెక్కంటి సాయి ప్రసాద్
- -ఆయన బాటలో సిద్ధమవుతున్న పలువురు కౌన్సిలర్లు
- -రాజీనామా చేసిన నేతలు జనసేనలో చేరవచ్చని ఊహాగానాలు

**కాకినాడ, జిల్లా బ్యూరో, వార్తా సంధ్య**
ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి (వైసీపీ) వరుస ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. తాజాగా కాకినాడ జిల్లాలో పార్టీకి మరో గట్టి షాక్ తగిలింది. సీనియర్ నాయకుడు, జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి నెక్కంటి సాయి ప్రసాద్ వైసీపీకి రాజీనామా చేశారు.



పెద్దాపురం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్‌గా పనిచేసిన సాయి ప్రసాద్, తన రాజీనామా లేఖను పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి పంపించారు. వ్యక్తిగత కారణాలతోనే తాను పార్టీని వీడుతున్నట్లు ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం పార్టీ భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితి కారణంగానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**సాయి ప్రసాద్ బాటలోనే మరికొందరు వైసీపీ కౌన్సిలర్లు**
సాయి ప్రసాద్ బాటలోనే జిల్లాలోని పలు పట్టణాలకు చెందిన మరికొందరు వైసీపీ కౌన్సిలర్లు కూడా పయనించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. వారంతా త్వరలోనే పార్టీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరవచ్చని ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, నేతలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈ వరుస రాజీనామాలు జిల్లా వైసీపీ శ్రేణుల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి.

# తిరుమలలో ప్రారంభానికి సిద్ధమైన వరల్డ్ క్లాస్ ఎస్వీ మ్యూజియం

- -సీఎం చేతుల మీదుగా ఎస్వీ మ్యూజియం ప్రారంభానికి టీటీడీ ఏర్పాట్లు ముమ్మరం
- -పనులు గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు టీటీడీ ఆదేశాలు
- -మ్యూజియం పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి
- -బ్రహ్మోత్సవాల నేపథ్యంలో మెరుగైన మొబైల్ సిగ్నల్ వ్యవస్థపై సమీక్ష
- -గరుడసేవ నాడు నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన
- -ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు



**తిరుమల, ఏపీ బ్యూరో, వార్తా సంధ్య**
తిరుమలలో భక్తులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎస్వీ మ్యూజియం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ మ్యూజియాన్ని ప్రారంభించేందుకు టీటీడీ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకున్న ఈ మ్యూజియం పనులను టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించారు. మ్యూజియంలోని అన్ని విభాగాల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. మ్యూజియం నిర్వహణకు సంబంధించి టీసీఎస్ బృందానికి కూడా అవసరమైన సూచనలు అందించాలని, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకయ్య చౌదరి దిశానిర్దేశం చేశారు.

**సిగ్నల్ వ్యవస్థపై టీటీడీ ప్రత్యేక దృష్టి**
తిరుమల బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లతో పాటు.. సిగ్నల్ వ్యవస్థపై టీటీడీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై కూడా అదనపు ఈవో సమీక్షించారు. ముఖ్యంగా తిరుమల, ఘాట్ రోడ్లు, కాలిబాట మార్గాల్లో మొబైల్ నెట్‌వర్క్‌ను పటిష్ఠం చేయాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేకించి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే గరుడసేవ రోజున మొబైల్ సిగ్నల్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**సర్వీస్ ప్రొవైడర్లతో కలిసి సమీక్ష**
ప్రస్తుతం అందుబాటులో ఉన్న సెల్ టవర్ల పనితీరును సర్వీస్ ప్రొవైడర్లతో కలిసి సమీక్షించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా నెట్‌వర్క్ సామర్థ్యాన్ని పెంచి, ఎలాంటి అంతరాయం లేకుండా కమ్యూనికేషన్ సేవలు అందేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి తిరుమల, తిరుపతి సర్వాంగ సుందరంగా ముస్తాబవుతుండగా, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు ఆధునిక సౌకర్యాలు అందించేందుకు టీటీడీ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది

# తెలుగుదేశం పార్టీ ఆఫీస్‌పై చంద్రబాబు ప్రశంసలు..

- -వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ కు అభినందన
- -విద్యుత్ స్వయం సమృద్ధి దిశగా టీడీపీ కేంద్ర కార్యాలయం
- -సోలార్ ప్యానళ్ల ద్వారా 800 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి
- -క్యాంపస్‌లోనే ఒక మెగావాట్ ఉత్పత్తికి అవకాశం ఉందని వెల్లడి
- -పర్యావరణ హితమైన ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సంతృప్తి




**అమరావతి, ఏపీ బ్యూరో, వార్తా సంధ్య**
తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం విద్యుత్ విషయంలో పూర్తి స్వయం సమృద్ధి సాధించే దిశగా పయనిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. పార్టీ లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ఆయన, పార్టీ కార్యాలయంలో చేపట్టిన పర్యావరణ హితమైన ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయం ఆదర్శప్రాయంగా ఉందని, ఇక్కడి వాతావరణం తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు.

**సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేశాం...**
ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "టీడీపీ కార్యాలయానికి అవసరమైన కరెంటును మనమే ఉత్పత్తి చేసుకునేందుకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేశాం. మనకు 1000 కిలోవాట్ల విద్యుత్ అవసరం ఉండగా, ఇప్పటికే 800 కిలోవాట్లు ఇక్కడే ఉత్పత్తి అవుతోంది. భవిష్యత్తులో ఈ క్యాంపస్‌లోనే ఒక మెగావాట్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం ఉంది" అని వివరించారు. కేవలం విద్యుత్‌కే పరిమితం కాకుండా, భూగర్భ జలాలను సమర్థవంతంగా కూడా వినియోగించుకోవాలని, ఆహార వ్యర్థాలతో కంపోస్ట్ ఎరువు తయారు చేసి ప్రాంగణంలోని చెట్లకు వినియోగించాలని సూచించారు.

**సంతృప్తి వ్యక్తం చేసిన చంద్రబాబు...**
పార్టీ కేంద్ర కార్యాలయం, పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేసిన చంద్రబాబు, "ఇలాంటి వాతావరణం అంటే అందరికీ ఇష్టమే. ఈ సందర్భంగా మన వర్కింగ్ ప్రెసిడెంట్‌ను (నారా లోకేశ్ ను) అభినందిస్తున్నాను" అని అన్నారు. ప్రస్తుతం పార్టీలో మంచి వాతావరణంలో శిక్షణా తరగతులు జరుగుతున్నాయని, ఈ స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పరిశీలించిన పరిగి ఎంఈవో ఎం. అంజయ్య





**వార్తా సంధ్య పరిగి, సెప్టెంబర్ 8:**
పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, పరిపాలనా పనితీరును మండల విద్యాశాఖాధికారి ఎం. అంజయ్య మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉదయం 9 గంటలకు లక్నాపూర్ ప్రాథమిక పాఠశాలకు చేరుకున్న ఆయన, ప్రార్థనా సమావేశం (అసెంబ్లీ)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతం, వారి క్రమశిక్షణ, అసెంబ్లీ నిర్వహణ తీరును పర్యవేక్షించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి, చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలను స్వయంగా, విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ (FLN) కార్యక్రమం, విద్యార్థుల అభ్యసన ప్రగతి రికార్డులు, చదువులో వెనుకబడిన పిల్లల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక బోధన, తీరుపై ఆరా తీశారు. ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే ఎఫ్ఆర్ఎస్, హాజరు నమోదు, పాఠశాల రికార్డులను తనిఖీ చేసి, వాటిని నిరంతరం అప్‌డేట్‌గా ఉంచాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి నాణ్యత, వంటగది పరిశుభ్రత, మెనూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ తర్వాత గోవిందపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈవో, విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూనే, చదవడం-రాయడం సామర్థ్యాలను మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో ఎం. అంజయ్య మాట్లాడుతూ... "ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని మెరుగుపరచడమే విద్యాశాఖ ప్రథమ లక్ష్యం. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి తగిన రీతిలో ప్రత్యేక బోధన అందించాలి. ప్రతి చిన్నారి తమ తరగతికి తగిన అభ్యసన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలి" అని స్పష్టం చేశారు...

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు ని బర్తరఫ్ చేయాలి

**- హనుమంతు ముదిరాజ్**



**వార్తా సంధ్య వికారాబాద్, సెప్టెంబర్ 08:**
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఆయనను కించపరిచేలా మాట్లాడిన ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు, ఇందుకు ప్రోత్సహించిన వారిని వెంటనే పదవుల నుంచి బర్తరఫ్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన తర్వాత విచక్షణ మరిచి అహంకారపూరితంగా ప్రవర్తిస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తిపై స్థాయి మరిచి దూషణలకు దిగడం హేయమైన చర్య అని ధ్వజమెత్తారు. గత పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాల వల్లే ప్రజలు బీఆర్ఎస్‌ను గద్దె దించారని, అధికారం పోయాక మళ్లీ ఏదో విధంగా అధికారంలోకి రావడానికి ఇలాంటి దిగజారుడు చేష్టలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇలాంటి తీరు కొనసాగితే భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కనుమరుగవడం ఖాయమని హెచ్చరించారు. గౌరవప్రదమైన స్థానాల్లో ఉన్న నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

# శాసనసభ స్పీకర్ కు తాతా మధు క్షమాపణ చెప్పాలి అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణుల ధర్నా



**వార్తా సంధ్య పరిగి, సెప్టెంబర్ 08:**
శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పరిగి పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. అత్యున్నత రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న నాయకుడిని, ఆయన కుటుంబాన్ని కించపరిచేలా మాట్లాడటం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని, ఆయనపై అనర్హత వేటు వేయాలని పట్టుబట్టారు. ఈ నిరసనలో పరిగి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వార్త సంధ్య

# ఈఫిల్ టవర్‌కు హిందూ సాధువులు..

**మహిళా సిబ్బందిని తప్పించడం పట్ల ఆందోళన**



**పారిస్ (వార్త సంధ్య) సెప్టెంబర్ 8.**
గత వారం పారిస్‌లోని ఈఫిల్ టవర్ ను ఓ హిందూ సంస్థకు చెందిన సాధువులు విజిట్ చేశారు. ఆ సమయంలో అక్కడ పనిచేస్తున్న మహిళా సిబ్బందిని విధుల నుంచి తప్పించారు. ఈ చర్యలను ఖండిస్తూ ఈఫిల్ టవర్‌లోని ఉద్యోగులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం ఈఫిల్ టవర్‌ను మూసివేశారు. శనివారం జరిగిన ఘటన గురించి ఉద్యోగులు మీటింగ్ నిర్వహించారు. బోచసన్వాసి అక్షర్ పురుషోత్తమ్ స్వామినారాయణ్ సంస్తాన్ (బీఏపీఎస్) సంస్థకు చెందిన సుమారు 100 మంది హిందూ సాధువులు ఈఫిల్ టవర్‌ను సందర్శించారు. ఆ సందర్శన సమయంలో మహిళా ఉద్యోగులను విధులకు దూరంగా ఉంచారు. హిందూ సాధువులకు మహిళలు కనబడాకుండా ఉండేందుకు ఆ నిర్ణయం తీసుకున్నారు.హిందూ సాధువుల బృందం వచ్చిన సమయంలో పురుషులను విధుల్లోకి తీసుకున్నట్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధి డయాన్ డావోని తెలిపారు. మహిళా సిబ్బందిని తప్పించిన అంశంపై మేనేజ్మెంట్‌తో చర్చలు జరిపారు. మళ్లీ ఇలా జరగకుడదని మేనేజ్మెంట్‌తో సిబ్బంది పేర్కొన్నది. ఆ ఘటన పట్ల సిబ్బందికి మేనేజ్మెంట్ క్షమాపణలు చెప్పింది. ఈఫిల్ టవర్ వద్ద జరిగిన ఘటనపై దర్యాప్తు చేపట్టనున్నట్లు పారిస్ మేయర్ ఎమ్మాన్యువల్ గ్రెగరి తెలిపారు. ఉద్యోగుల ఆగ్రహాన్ని అర్థం చేసుకున్నామని, వారి మనస్తాపం వాస్తవమైందే అని గ్రెగరి అన్నారు. ఈ ఘటనకు చెందిన అన్ని అంశాలు తెలవాల్సిందే అని పేర్కొన్నారు. ఇటీవల పారిస్ శివారు ప్రాంతంలో ఓ హిందూ ఆలయాన్ని ఓపెన్ చేశారు. ఆ గుడి ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు హిందూ సంస్థకు చెందిన సాధువులు పారిస్‌కు చేరుకున్నారు. అయితే ఆ బృందం సంఖ్య భారీగా ఉన్న నేపథ్యంలో ఇతరులకు ఇబ్బంది కలిగించరాదన్న ఉద్దేశంతో ఈఫిల్ టవర్ వద్ద ఏర్పాట్లు చేశారు. ఆ బృందం రాక సమయంలో ఎవరికీ ఎటువంటి అడ్డు కలిగించలేదని ఈఫిల్ టవర్ మేనేజ్మెంట్ తన ప్రకటనలో తెలిపింది. అతిథులను ఆహ్వానించడం అంటే మన విలువల్ని పోగొట్టుకోవడం కాదు అని, ఫ్రాన్స్‌లో మహిళలు ప్రజాజీవితంలో సంపూర్ణంగా ఉంటారని, ఒకరి కోసం వాళ్లను అదృశ్యం కావాలని చెప్పరని నేషనల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ యేట్ బ్రాన్ పివెట్ తెలిపారు.

# ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్న పుతిన్, మోదీ



**న్యూఢిల్లీ (వార్త సంధ్య) సెప్టెంబర్ 8.**
ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. శుక్రవారం ఢిల్లీలో ద్వైపాక్షిక భేటీలో పాల్గొనున్నారు. వాణిజ్యం, ఆర్థిక సహకారంపై చర్చించనున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్‌కోవ్ తెలిపారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు పుతిన్ ఇండియా వస్తున్నారు. సెప్టెంబర్ 12వ తేదీ నుంచి ఢిల్లీలో ఆ సదస్సు జరగనున్నది. ద్వైపాక్షిక సంబంధాలపై పుతిన్, మోదీ భేటీలో చర్చించనున్నట్లు దిమిత్రి తెలిపారు. బ్రిక్స్ సమ్మిట్‌ను హోస్ట్ చేస్తున్న ఇండియా దాంట్లో సక్సెస్ కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని దేశాల తమ కరెన్సీతో భారత్‌పై వత్తిడి తెస్తున్న నేపథ్యంలో ఆర్థిక రంగం గురించి కూడా చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. సుఖోయ్-57 ఫిఫ్త్ జనరేషన్ యుద్ధ విమానాలు, అణ్వస్త్ర విద్యుత్తు కేంద్రాలు, అమెరికా ఆంక్షల గురించి కూడా ఇరువురు నేతలు చర్చించనున్నారు.

# ఢిల్లీ మాజీ సీఎస్ రాకేశ్ మెహతా ఆత్మహత్య



**న్యూఢిల్లీ(వార్త సంధ్య) సెప్టెంబర్ 8.**
ఢిల్లీ మాజీ ప్రధాన కార్యదర్శి రాకేశ్ మెహతా(74) నోయిడాలోని తన నివాసంలో సెప్టెంబర్ 6న ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన తన ఆరోగ్య, మానసిక సమస్యలను ప్రస్తావిస్తూ రాసిన ఒక నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. 1975 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి రాకేశ్ మెహతా.. మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ హయాంలో పనిచేశారు.

# పొగాకు వాడకంతో ఏటా 70 లక్షల మంది మృతి

**-దేశంలో 26.7 కోట్ల మంది బానిసలు**

**-భారత్‌లోనూ వేగంగా విస్తరిస్తోన్న**

**-పొగాకు ఉత్పత్తుల వినియోగం : డబ్ల్యూహెచ్‌ఓ**




**న్యూఢిల్లీ (వార్త సంధ్య) సెప్టెంబర్ 8.**
పొగాకు వాడకంతో దేశవ్యాప్తంగా ఏడాదికి 70 లక్షల మంది బలవుతున్నారు. దాదాపు 26.7 కోట్ల మంది వయోజనులు ఈ పొగాకుకు బానిసలుగా మారుతున్నారు. అంతేకాక ప్రతి ఏటా సుమారు 8,21,000 టన్నుల పొగాకు, దాని సంబంధిత ఉత్పత్తులను దేశ ప్రజలు వినియోగిస్తున్నారు. పొగాకు అధికంగా తాగే వారిలో మిజోరం టాప్‌లో ఉంది. అక్కడి పురుషులలో 73 శాతం మంది, మహిళల్లో 62శాతం మంది పొగాకుకు బానిసయ్యారు. ?ఈ పొగాకు వాడకంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ), జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ ఎఫ్ హెచ్‌ఎస్) చేసిన అధ్యయనంతో ఈ విషయాలు బయటపడ్డాయి. పొగాకు వాడే వారిలో సుమారు 26 శాతం మంది సిగరెట్లు, బీడీలను సేవిస్తున్నారు. 74శాతం మంది ఖైనీ, గుట్కా, జర్దా వంటి పొగాకు ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారు. 2034 నాటికి భారతదేశ పొగాకు మార్కెట్ 9,88,000 టన్నులకు చేరుకోవచ్చని ఐఎంఏఆర్ సీ గ్రూప్ అంచనా వేసింది. ప్రపంచంలో చైనా తర్వాత పొగాకును అత్యధికంగా వినియోగించే, ఉత్పత్తి చేసే దేశం ఇండియానే (రెండో ప్లేస్). ఆ తర్వాతి స్థానంలో బ్రెజిల్ ఉంది. భారత్‌లో చౌకగా, విరివిగా పొగాకు ఉత్పత్తులు లభిస్తున్నాయి. దీంతో అన్ని ఆదాయ వర్గాల ప్రజలు పొగాకు వ్యసనం బారిన పడుతున్నారు. ? గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే (జీఏటీఎస్ ) ఇండియా 2016-17 ప్రకారం, 15 ఏండ్లకు పైబడిన సుమారు 26.7 కోట్ల మంది భారతీయులు పొగాకు వాడుతున్నారు. పురుషులు 19.8 కోట్ల మంది, మహిళలు 5.3 కోట్ల మంది పొగాకును వినియోగిస్తున్నారు. పొగాకు ఉత్పత్తులలో పురుషులు, మహిళలు ఇద్దరూ ఎక్కువగా ఉపయోగించే వాటిలో పాన్ మసాలా ఒకటి. 14.9శాతం మంది పురుషులు, 2.2శాతం మహిళలు పొగాకు కలిపిన పాన్ మసాలాను వినియోగిస్తున్నారు. 12.4శాతం పురుషులు, 1.3శాతం మంది మహిళలు ఖైనీని ఉపయోగిస్తున్నారు. సిగరెట్‌ను 13.3శాతం, 1.4శాతం మహిళలు కాల్చుతున్నారు. ధూమపానం చేసే పురుషులలో సగటున 46శాతం మంది రోజుకు ఐదు లేదా అంతకంటే ఎక్కువ సిగరెట్లు, బీడీలను తాగుతున్నారు.? ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ ) ప్రకారం, పొగాకు మానవ శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. క్యాన్సర్, గుండె జబ్బులు, పక్షవాతం, ఊపిరితిత్తుల వ్యాధులకు కారణమవుతుంది. అలాగే సంతానోత్పత్తి సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. క్రమంలో పొగాకు తాగేవారి అకాల మరణానికి దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా 120 కోట్లకు పైగా ప్రజలు పొగాకుకు బానిసయ్యారు. ప్రతి ఏటా పొగాకు వల్ల 70 లక్షలకు పైగా ప్రజలు మరణిస్తున్నారు. ఈ మృతుల్లో సెకండ్ హ్యాండ్ స్మోక్‌కు గురయ్యే 16 లక్షల మంది ఉన్నారు. భారత్‌లో ప్రతి ఏటా 13.5 లక్షల మరణాలు పొగాకు వాడకం కారణంగానే సంభవిస్తున్నాయి.

**మిజోరం టాప్**


జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ ఎఫ్ హెచ్‌ఎస్) డేటా ప్రకారం, దేశంలో ఎక్కువగా పొగాకు వాడుతున్న రాష్ట్రంగా మిజోరం నిలిచింది. అక్కడ 73శాతం మంది పురుషులు, 62 శాతం మంది మహిళలు పొగాకును వినియోగిస్తున్నారు. అండమాన్ నికోబార్ దీవుల్లో 59శాతం మంది పురుషులు పొగాకు తాగుతున్నారు. మణిపూర్ 58శాతం మంది పొగాకును వాడుతున్నారు. సగటు పొగాకు వినియోగదారుడు పొగాకు ఉత్పత్తులపై నెలకు సుమారు రూ.350- 400 ఖర్చు చేసున్నట్టు సర్వేలో తేలింది. 2026 ఫిబ్రవరి 1 నుంచి పొగాకు ఉత్పత్తులపై జీఎస్‌టీని 28శాతం నుంచి 40శాతానికి పెంచింది. అధిక పన్నులు విధించడం వెనుక ఉన్న ఉద్దేశం పొగాకు ఉత్పత్తుల ధరలను పెంచి, వాటి వినియోగాన్ని తగ్గించడం. అయినా పొగాకుకు బానిసలైన వారు ఈ ధరలను లెక్క చేయడం లేదు.

**దేశ జీడీపీపై ప్రభావం**

పొగాకు సంబంధిత వ్యాధులు, అకాల మరణాల వల్ల దేశం తన స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)లో సుమారు 1శాతం మేర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం అంచనా వేసింది. పొగాకు ఉత్పత్తులపై వసూలయ్యే ప్రతి 100 రూపాయల ఎక్సైజ్ పన్నుకు, ఆర్థిక వ్యవస్థపై సుమారు 816 రూపాయల భారం పడుతోంది. మరోవైపు, గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ నిర్వహించిన 'గృహ వినియోగ వ్యయ సర్వే'లో కీలక విషయాలు వెల్లడయ్యాయి.

# ఇజ్రాయెల్‌పై బ్రిటన్, ఫ్రాన్స్ ఆంక్షలు

**న్యూఢిల్లీ: (వార్త సంధ్య) సెప్టెంబర్ 8.**
ఆక్రమిత్ వెస్ట్ బ్యాంక్‌లోని ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్ల నుంచి వచ్చే వస్తువులపై బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా ఆంక్షలు విధించాయి. దీనిపై ఇజ్రాయెల్ వెంటనే స్పందించింది. జెరూసలేంలోని కాన్సులేట్‌ను మూసివేయడంతో పాటు బ్రిటిష్ అధికారులపై అదనపు చర్యలను చేపట్టే ప్రణాళికను ప్రకటించింది.ఐక్యరాజ్యసమితి, చాలా దేశాలు వెస్ట్ బ్యాంక్‌లోని ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లను చట్టవిరుద్ధమైనవిగా పరిగణిస్తున్నాయి.



# మంచినీళ్ల కోసం కొట్టుకున్న పాక్ సైనికులు..

**--22 మందికి గాయాలు**



**న్యూఢిల్లీ (వార్త సంధ్య) సెప్టెంబర్ 8.**
పాకిస్తాన్‌లో సైనికులకు సరిపడా మంచి నీళ్లు కూడా ఇవ్వలేకపోతోంది ప్రభుత్వం. కానీ, బయటకు మాత్రం ఏదో గొప్ప దేశంలాగా ప్రగల్భాలు పలుకుతుంది. అక్కడ సైనికులే మంచి నీళ్ల కోసం కొట్టుకునే పరిస్థితి తలెత్తిందంటే ఆ దేశం పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు.. అక్కడ నీటి కొరత ఎలా వేధిస్తుందో అంచనా వేయవచ్చు.తాజాగా పాకిస్తాన్‌లో రెండు గ్రూపులకు చెందిన సైనికులు మంచి నీటి కోసం పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో 22 మంది సైనికులు గాయపడ్డట్లు తెలుస్తోంది. ఈ ఘటన పాకిస్తాన్‌లోని అప్పర్ సైత్ వజిరిస్తాన్ ప్రాంతంలోని అస్మాన్ మాంజా బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగింది. అక్కడి నీటి పంపిణీ కేంద్రంలో సైనికుల మధ్య ఘర్షణ తలెత్తింది. స్పెషల్ సర్వీస్ గ్రూప్ (ఎస్‌ఎస్‌జీ) కమాండోలు, ఫ్రంటియెర్ కార్ప్స్ (ఎఫ్‌సీ) ట్రూప్స్‌కు, ప్లెయిన్ క్లోత్స్ మిలిటరీ ఇంటెలిజెన్స్ పర్సనల్ గ్రూప్‌కు మధ్య ఈ వివాదం నడిచింది. వీరు విధులు నిర్వర్తించే ఈ ప్రాంతంలో తీవ్ర నీటి కొరత ఉంది. దీంతో ట్యాంకర్ల ద్వారానే కొంతకాలంగా నీటి సరఫరా జరుగుతోంది. విధుల్లో ఉన్న ఆయా గ్రూపులకు చెందిన సైనికులు ఈ ట్యాంకర్ల నీటినే వాడుకోవాలి. అయితే, తాజాగా ఒక ట్యాంకర్ వచ్చిన సందర్భంగా ఆ నీటిని తామంటే తామే వాడుకుంటామంటూ ఈ గ్రూపుల మధ్య ఘర్షణ జరిగింది. ఒక గ్రూపు సైనికులు, మరో విభాగపు సైనికులపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. పరస్పరం దాడులు చేసుకోవడంతో దాదాపు 22 మంది సైనికులు గాయపడ్డారు. ఈ ఘటనలో గాయపడ్డవారికి అక్కడి ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. అయితే, ఈ ఘటన ద్వారా పాక్ సైనికులు ఎంత క్రమ శిక్షణతో ఉంటారో తేలింది. అలాగే, పాక్ సైన్యంలోని డొల్లతనం, నిధుల లేమి వంటివి కూడా మరోసారి చర్చకు వస్తున్నాయి.

# ప్రధాని సభా ప్రాంగణంలో భద్రతా వైఫల్యం..

**-నకిలీ అధికారి అరెస్ట్, తుపాకీ స్వాధీనం..!**



**న్యూఢిల్లీ (వార్త సంధ్య) సెప్టెంబర్ 8.**
ప్రధాని నరేంద్ మోడీ ముంబై పర్యటనకు కొన్ని గంటల ముందే కలకలం రేగింది. ప్రధాని సభా ప్రాంగణంలో భద్రతా వైఫల్యం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో ఇద్దరు ఒక అధికారి, అతడి బాడీగార్డ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రధాన మంత్రి కార్యాలయం అధికారిగా ఫోర్జరీ ఐడీ కార్డు కలిగిన వ్యక్తిని, అతడి బాడీగార్డ్‌ను అదుపులోకి తీసుకున్నారు. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని నీతా ముకేశ్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో వీరు అనుమానాస్పందంగా సంచరించడంతో పోలీసులు తనిఖీ చేశారు. దాంతో, ఇద్దరూ దొరికిపోయారు. వీరి నుంచి ఒక తుపాకీ స్వాధీనం చేసుకున్నారు.ముంబైలోని జియో వరల్డ్ సెంటర్‌లో ప్రధాని నరేంద్ర మోడీ సభ ఆరంభానికి భద్రతా వైఫల్యం నెలకొంది. ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026 ఆవిష్కరణకు ప్రధాని రాక నేపథ్యంలో ఇద్దరు వ్యక్తులు నకిలీ గుర్తింపు కార్డులతో సభా ప్రాంగణంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని నీతా ముకేశ్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వీరిని తనిఖీ చేసిన పోలీసులు అనంతరం.. అదుపులోకి తీసుకున్నారు.ప్రధాన మంత్రి కార్యాలయం అధికారిగా నకిలీ ఐడీ కార్డు కలిగిన వ్యక్తిని రోషన్ పరేఖ్‌గా గుర్తించారు. అతడి బాడీగార్డ్ నుంచి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఉన్నత స్థాయి భద్రత ఉన్నప్పటికీ వీరిద్దరు నకిలీ ఐడీ కార్డులతో అంత దూరం ఎలా రాగలిగారు? అనే కోణంలో ముంబై నేర విభాగం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నిబంధనలు ఉల్లంఘించినట్లేనా..

**--మెటాను నిలదీసిన సీజేపీ**



**న్యూఢిల్లీ (వార్త సంధ్య) సెప్టెంబర్ 8.**
తమ పోస్టులను ఇన్‌స్టాగ్రామ్ పదేపదే తొలగించడంపై మెటాపై సీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించినంత మాత్రాన నిబంధనలు ఉల్లంఘించినట్లేనా అని మెటాను సీజేపీ ప్రశ్నించింది. దీనిపై తాజాగా సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.తాము చేస్తున్న పోస్టులు నిబంధనలకు అనుగుణంగా ఉన్నా సరే.. వాటిని మెటా కావాలనే తొలగిస్తోందని దీప్కే ఆరోపించారు. సీజేపీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో చేసిన పలు పోస్టులను ఆ సంస్థ మాతృసంస్థ మెటా తొలగించిన విషయాన్ని ఆయన గుర్తించారు. తమ పోస్టులు ఎక్కువగా ప్రభుత్వాన్ని ప్రశ్నించేవిగానే ఉంటాయని, అవి ఇన్‌స్టాగ్రామ్ కమ్యూనిటీ గైడ్‌లైన్స్‌కు అనుగుణంగానే ఉంటాయన్నారు. ప్రజల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తేనే నిబంధనలు ఉల్లంఘించినట్లు అవుతుందా అని మెటాను ఆయన నిలదీశారు. సీజేపీ మరో నేత సౌరవ్ దాస్ కూడా ఇదే అంశంపై మెటాను ప్రశ్నించారు.తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ విషయంలో కూడా మెటా ఇలాగే వ్యవహరిస్తోందన్నారు. తన ఖాతాను మెటా నియంత్రిస్తోందని, పోస్టులను తొలగిస్తోందని, కొన్నిరోజులు పని చేయకుండా చేస్తోందని ఆయన ఆరోపించారు. దిమాగి నక్సల్స్ అంటూ చేసిన పలు పోస్టులను మెటా ఇటీవల తొలగించింది. సెన్సిటివ్ కంటెంట్ అంటూ తొలగించింది. దీనిపైనే మెటా అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వ ఒత్తిడికి లొంగవద్దని కోరింది.

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com epaper.vaarthasadhya.com

# చిరంజీవి 'కాకా'లో అనస్వర రాజన్..

## - ఎంబీబీఎస్ స్టూడెంట్‌గా ఫస్ట్ లుక్ అదిరింది!




మలయాళం ఇండస్ట్రీలో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న యువ కథానాయిక అనస్వర రాజన్ ఇప్పుడు తెలుగులో వరుస అవకాశాలతో బిజీగా మారుతోంది. ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు దగ్గరవుతున్న ఈ మలయాళీ బ్యూటీ.. తాజాగా మరో తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో టాలీవుడ్‌లో ఆమె జోరు మరింత పెరిగినట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం అనస్వర రాజన్ చేతిలో ఉన్న ప్రాజెక్టుల్లో 'కాకా' మాత్రం ఆమె కెరీర్‌లోనే అత్యంత కీలకమైన చిత్రంగా నిలవనుంది. మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ భారీ సినిమాలో అనస్వర ఓ కీలకమైన పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాలో ఆమె పోషిస్తున్న పాత్రపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది.అనస్వర రాజన్ పుట్టినరోజు సందర్భంగా 'కాకా' చిత్రబృందం ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో అనస్వరను ఎంబీబీఎస్ విద్యార్థిని అమ్ములుగా పరిచయం చేశారు. చాలా సహజమైన, హోమ్లీ లుక్‌లో కనిపిస్తున్న ఆమె ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సాధారణ గ్లామర్ లుక్‌కు భిన్నంగా.. ఓ మెడికల్ స్టూడెంట్‌గా అనస్వరను చూపించడం ప్రత్యేకంగా నిలిచింది. ఆమె పాత్ర సినిమాకు కథాపరంగా ఎంత ముఖ్యమో పోస్టర్‌లోనే హింట్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా అనస్వర వెనుక భాగంలో నీడలా కనిపిస్తున్న చిరంజీవి పాత్ర.. ఈ సినిమాలో వీరిద్దరి మధ్య ఉన్న బంధంపై ఆసక్తిని పెంచుతోంది.'కాకా' సినిమాలో అనస్వర రాజన్ చిరంజీవి కూతురు 'అమ్ములు' పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. తండ్రి-కూతుళ్ల అనుబంధం సినిమాకు కీలకమైన ఎమోషనల్ పాయింట్‌గా ఉండే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఫస్ట్ లుక్‌లో చిరంజీవిని నేరుగా చూపించకుండా ఆయన నీడను మాత్రమే హైలైట్ చేయడం ద్వారా.. అమ్ములు జీవితంలో ఆయన పాత్ర ఎంత కీలకమో చెప్పే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తోంది. దీంతో సినిమాలో అనస్వర పాత్ర కేవలం గ్లామర్ కోసమే కాకుండా కథలో బలమైన ప్రాధాన్యత కలిగి ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మలయాళ సినిమాలతో కెరీర్ ప్రారంభించిన అనస్వర రాజన్.. ఇప్పుడు టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులను దక్కించుకుంటోంది. ఇప్పటికే ఆమె నటించిన తెలుగు చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంటుండగా.. తాజాగా 'అంతా రాములోరు చూసుకుంటారు' చిత్రానికి కూడా సైన్ చేసింది.దీంతో తెలుగులో ఆమె చేయబోయే సినిమాల సంఖ్య నాలుగుకు చేరినట్లు తెలుస్తోంది. అయితే వీటిలో 'కాకా' మాత్రం భారీ స్టార్ హీరోతో కలిసి నటిస్తున్న కారణంగా ఆమె కెరీర్‌కు మరింత కీలకంగా మారనుంది.మెగాస్టార్ చిరంజీవి వంటి సీనియర్ స్టార్‌తో కలిసి నటించే అవకాశం రావడం అనస్వరకు పెద్ద ప్లస్‌గా మారనుంది. ముఖ్యంగా తండ్రి-కూతుళ్ల బంధం చుట్టూ కథనం సాగితే.. ఆమె నటనకు మంచి స్కోప్ ఉండే అవకాశం ఉంది.

# సెన్సార్ పూర్తి చేసుకున్న సుమంత్ 'మహేంద్రగిరి వారాహి'.!

వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే హీరో సుమంత్ నటిస్తున్న తాజా చిత్రం 'మహేంద్రగిరి వారాహి'. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'ఖ/యూ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. ఈ చిత్రంలో సుమంత్ సరసన మీనాక్షి గోస్వామి, ఐశ్వర్య రాజేష్ మరియు మాళవికా నాయర్ నటిస్తుండగా, వెన్నెల కిషోర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. అప్పు రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను రాగమయూరి ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు బ్రిడ్జ్ ఫిలిప్స్ బ్యానర్‌లపై మధు కాలిపు నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.




# సూర్య 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఓటీటీ రిలీజ్ ఫిక్స్.

## - నెట్‌ఫ్లిక్స్‌లో ఈ తేదీ నుంచి స్ట్రీమింగ్!




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. తమిళంతో పాటు తెలుగులోనూ మంచి మార్కెట్, భారీ ఫాలోయింగ్ ఉన్న సూర్య.. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తన సినిమాల పరిధిని మరింత పెంచుకుంటున్నారు. ఈ క్రమంలో ఆయన హీరోగా నటించిన లేటెస్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలో సూర్యకు జోడీగా మమితా బైజు నటించారు. ఆగస్టులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. ముఖ్యంగా కథలోని భావోద్వేగ అంశాలు, కుటుంబ అనుబంధాలను దర్శకుడు తెరకెక్కించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకున్నట్లు టాక్ వచ్చింది.విశ్వనాథ్ అండ్ సన్స్' థియేట్రికల్ రన్ దాదాపుగా పూర్తవుతున్న నేపథ్యంలో.. ఇప్పుడు డిజిటల్ రిలీజ్‌పై అధికారికంగా క్లారిటీ వచ్చింది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.తాజా సమాచారం ప్రకారం సెప్టెంబర్ 11 నుంచి 'విశ్వనాథ్ అండ్ సన్స్' నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. దీంతో థియేటర్లలో సినిమాను మిస్ అయిన ప్రేక్షకులతో పాటు మరోసారి కుటుంబ సమేతంగా ఈ ఎమోషనల్ డ్రామాను చూడాలనుకునే వారికి ఓటీటీ ద్వారా అవకాశం లభించనుంది. ఓటీటీ రిలీజ్ విషయంలోనూ మేకర్స్ ప్రత్యేకంగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా కేవలం ఒరిజినల్ తమిళ భాషలో మాత్రమే కాకుండా పలు డబ్బింగ్ వెర్షన్లలోనూ అందుబాటులోకి రానుంది. తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా 'విశ్వనాథ్ అండ్ సన్స్'ను ప్రేక్షకులు వీక్షించవచ్చు. దీంతో ఈ సినిమా రీచ్ మరింత విస్తరించే అవకాశం ఉంది. ప్రత్యేకంగా తెలుగు ప్రేక్షకులకు కూడా సినిమా అందుబాటులోకి రానుండటంతో.. సూర్య అభిమానులతో పాటు వెంకీ అట్లూరి సినిమాలను ఇష్టపడే ప్రేక్షకుల్లోనూ ఆసక్తి నెలకొంది.'విశ్వనాథ్ అండ్ సన్స్'లో సూర్య, మమితా బైజు జోడీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఫ్యామిలీ ఎమోషన్స్‌కు ప్రాధాన్యత ఇచ్చిన కథలో వీరి పాత్రలు కథనానికి అనుగుణంగా సాగుతాయని తెలుస్తోంది.ముఖ్యంగా సూర్య తన స్టార్ ఇమేజ్‌కు భిన్నంగా ఎమోషనల్ టచ్ ఉన్న పాత్రలో కనిపించడం సినిమాకు ప్రత్యేకతగా నిలిచిందనే టాక్ వినిపించింది. మరోవైపు మమితా బైజు కూడా తన పాత్రకు తగినట్లుగా నటించి ఆకట్టుకున్నట్లు ప్రేక్షకుల నుంచి స్పందన వచ్చింది.

# మరో మల్టీప్లెక్స్‌ను ప్లాన్ చేస్తున్న విజయ్ దేవరకొండ..


## హైదరాబాద్‌లో ఏర్పాటుపై కసరత్తు!

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ సినిమా థియేటర్ల వ్యాపారాన్ని విస్తరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అల్లు అర్జున్, మహేశ్ బాబు, రవితేజ వంటి అగ్ర కథానాయకులు రెండేసి మల్టీప్లెక్స్‌లతో తమ వ్యాపారాన్ని విస్తరిస్తుండగా తాజాగా అదే బాటలో రౌడీ హీరో కూడా నడవబోతున్నట్లు తెలుస్తుంది. ఏషియన్ గ్రూప్‌తో కలిసి ఇప్పటికే మహబూబ్‌నగర్‌లో 'ఏవీడీ సినిమాస్' పేరుతో ఒక అత్యాధునిక మల్టీప్లెక్స్‌ను నిర్వహిస్తున్న ఆయన, ఇప్పుడు మరో కొత్త మల్టీప్లెక్స్‌ను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.నార్త్ హైదరాబాద్‌లోని ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని మేడ్చల్ లేదా మల్కాజ్‌గిరి ప్రాంతంలో ఈ కొత్త మల్టీప్లెక్స్‌ను నిర్మించాలని ఆయన యోచిస్తున్నట్లు సినీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే, ఈ ప్రణాళిక ప్రస్తుతం ప్రాథమిక దశలోనే ఉందని, త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.



# యష్ 'టాక్సిక్'కు ఓటీటీ షాక్..

## రూ.150 కోట్ల ఆఫర్ నుంచి రూ.30 కోట్లకు పడిపోయిందా?



కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. 'కేజీఎఫ్ 2' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత యష్ నటించిన సినిమా కావడంతో ఈ మూవీపై దేశవ్యాప్తంగా భారీ హైప్ ఏర్పడింది. అయితే థియేటర్లలో మాత్రం సినిమా ఆశించిన స్థాయిలో వసూళ్లు సాధించలేకపోయిందనే టాక్ వచ్చింది. ఇప్పుడు అదే ప్రభావం 'టాక్సిక్' డిజిటల్ రైట్స్‌పై పడినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. విడుదలకు ముందు భారీ మొత్తంలో ఓటీటీ సంస్థలు ఆఫర్లు ఇచ్చినప్పటికీ.. సినిమా ఫలితం తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందనే వార్తలు వినిపిస్తున్నాయి.టాక్సిక్'పై విడుదలకు ముందు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం సుమారు రూ.150 కోట్ల ఆఫర్ చేసినట్లు సమాచారం. యష్ క్రేజ్‌తో పాటు సినిమాకు ఉన్న భారీ బజ్, టీజర్‌లో కనిపించిన బోల్డ్ కంటెంట్, స్టార్ హీరోయిన్ల గ్లామర్ వంటి అంశాలు ఈ ఆఫర్‌కు కారణమని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే ఆ సమయంలో ఈ ఆఫర్‌ను మేకర్స్ తిరస్కరించినట్లు తెలుస్తోంది. థియేటర్లలో సినిమా భారీ విజయం సాధిస్తే డిజిటల్ రైట్స్ విలువ మరింత పెరిగి రూ.200 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉందని భావించినట్లు టాక్. కానీ బాక్సాఫీస్ ఫలితం అంచనాలకు భిన్నంగా రావడంతో ఇప్పుడు లెక్కలు పూర్తిగా మారిపోయినట్లు తెలుస్తోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం 'టాక్సిక్' డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ కోసం జీ5 సుమారు రూ.30 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. విడుదలకు ముందు వచ్చిన రూ.150 కోట్ల ఆఫర్‌తో పోలిస్తే ఇది చాలా తక్కువ మొత్తం. అంటే సినిమా విడుదలకు ముందు ఉన్న అంచనాలు, విడుదల తర్వాత వచ్చిన ఫలితం ఓటీటీ మార్కెట్‌పై ఎంత ప్రభావం చూపించాయో ఈ సంఖ్యలు చెబుతున్నాయని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే రూ.150 కోట్ల ఆఫర్, రూ.30 కోట్ల ప్రస్తుత ఆఫర్‌కు సంబంధించిన వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అందువల్ల ఇవి ప్రస్తుతం మీడియా, ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారంగానే చూడాల్సి ఉంటుంది. పాన్ ఇండియా సినిమాలకు థియేట్రికల్, ఓటీటీతో పాటు శాటిలైట్ రైట్స్ కూడా కీలక ఆదాయ వనరుగా ఉంటాయి. అయితే 'టాక్సిక్' విషయంలో 'ఏ' సర్టిఫికెట్ కంటెంట్ కారణంగా టెలివిజన్ ప్రసారానికి కొన్ని సమస్యలు ఎదురవుతున్నట్లు సమాచారం.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.